ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

విజయవాడ
బుధవారం
4—12—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

సంపుటం : 61
నెంబరు : 239
పుటలు : 6
వెల : 25 పైసలు

చందా వివరాలు

	విడిగా	తపాలా సహా
విడి పత్రిక —	రు. 0—65	పైసలు
సంవత్సరమునకు —	రు. 28—60	31—20
ఆరు మాసములకు—	రు. 14—30	15—60
మూడు మాసములకు—	రు. 7—15	7—80

అందమైన వజ్రములు
స్వ గుణీకృతమైన
ఆనంద మిచ్చే బహుమతి...
అది మంచిదై వుండాలి
పైగా మీచే యివ్వబడింది
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
బా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

సి. బి. ఐ. నివేదికను సమర్పించకపోతే లోక్‌సభలో సత్యాగ్రహం : మొరార్జీ హెచ్చరిక



"ఆయన్ని మైసా చట్టంకింద అరెస్టుచేసి ఉదయమే తీసుకెళ్లారు: భూశాసాయంత్రానికివచ్చేయొచ్చు"

న్యూఢిల్లీ, డిసెంబరు 3: సభాపతి ఆదేశాలను ప్రభుత్వం ఇంకా దిక్కరిస్తూ, సి. బి. ఐ. నివేదికను లోక్‌సభకు సమర్పించకపోతే, సభలో సత్యాగ్రహం జరపడం తప్ప ప్రతిపక్షాలకు గత్యంతరం వుండదని మాజీ ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో హెచ్చరించారు.

ప్రశ్నోత్తరాల అనంతరం శ్రీ మొరార్జీ దేశాయ్ మాట్లాడుతూ సభకు సి. బి. ఐ. నివేదికను నివేదించాలని కోరుతూ పై హెచ్చరిక చేశారు. నిన్న ఇచ్చిన తీర్పు ఆమలు తిరిగేటట్టు చూడవలసినదిగా కూడా సభాపతికి శ్రీ మొరార్జీ విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్షాలవీ— కొన్ని సమయాలలో ఆధికార పక్షాన్ని సమర్థించే వారు సైతం— యీ విషయంలో సమైక్యతతో వుండగా, కొన్ని విషయాలను దాని పెట్టాలని భావించక పోతే ప్రభుత్వం ఎందుకు తప్పించుకుని తిరుగుతోందని శ్రీ మొరార్జీ ప్రశ్నించారు. శ్రీ తుల్‌మోహన్‌రామ్ పై హక్కుల తీర్మానాన్ని చర్చించడానికి సభవారికి సి. బి. ఐ. నివేదికను అందజేయక తప్పదన్నారు. సభకు విషయాలను తెలియ జేస్తామని ప్రభుత్వం చెప్పిందనీ, అందుపల్ల నివేదికను సమర్పించగలమన్న హామీ దీనిలో ఉన్నదనీ, ఎవరూ ఈ విషయాన్ని ఖండించ లేదనీ ఆయన అన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం దీనిని ఖండించవచ్చునని, అందుకు వారు అలవాటు పడ్డారని, అయితే ఆ వాదనకు సభాపతి పార్టీ కాదనీ శ్రీ మొరార్జీ చెప్పారు.

సాధారణంగా వెనుక బెంచీలో ప్రశాంతంగా కూర్చునే మొరార్జీ నేడు ప్రతిపక్షాల మొదటి బెంచీపై కూర్చున్నారు. శ్రీ మొరార్జీ ప్రసంగాన్ని సభ్యులు నిశ్శబ్దంగా విన్నారు. ఒక దశలో ఆయనకు అభ్యంతరం చెప్పడానికి కొంతిమంది కాంగ్రెస్ సభ్యులు ప్రయత్నించబోయారు కాని అలా చేయకుండా వారిని వారి మిత్రులు నిరోధించారు.

సభాపతి తీర్పును తాము ఎప్పుడూ ప్రశ్నించబోమని శ్రీ మొరార్జీ చెబుతూ నలుగురు మంత్రులపై హక్కుల తీర్మానాలను సభాపతి త్రోసివేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తగిన సమయంలో గాని, పూర్తిగా గాని అమలు కాలేదని తీర్పులో సూచించారనీ, తామిచ్చిన తీర్పు అమలు జరిగేటట్టు చూడవలసినదిగా మాత్రం సభాపతిని కోరుతున్నామనీ అన్నారు. సభలో చర్చ ద్వారా మాత్రమే ఈ వివాదాల పరిష్కారం కాగలదని కూడా సభాపతితీర్పులో సూచించారన్నారు. అందుచేత హామీ విషయంలో వివాదం వున్నదన్నది స్పష్టమైందన్నారు. దర్యాప్తు పూర్తి అయినతర్వాత కర్య తీసుకోబోయే ముందు, సభవారికి విషయం తెలియజేయడం జరుగుతుందని ఇచ్చిన హామీ స్పష్టంగా ఉన్నదన్నారు. కాని వారు సభముందు రావడానికి మారుగా కోర్టుకు వెళ్లారన్నారు.

"వారు హామీని ఉల్లంఘించారని చెప్పలేను. కాని హక్కుల తీర్మానాన్ని తప్పించుకు నేందుకు యీ హామీని నేర్పుగా దాటివేశారు. ఇది సభా గౌరవానికి, నా గౌరవానికి, మీ (సభాపతి) గౌరవానికి సంబంధించినది. ఈ విషయంపై కొందరు మంత్రులు ఈ సభకు హామీలు ఇచ్చారు. కాబట్టి యిది ప్రభుత్వ గౌరవానికి కూడా సంబంధించినదే" అని శ్రీ మొరార్జీ అన్నారు.

ప్రభుత్వం తరపున ఒక మంత్రి హామీ ఇచ్చిన తర్వాత ఆ మంత్రికి శాఖ మారడంతో ఆ హామీ పోదనీ, ఇచ్చిన హామీ పరిపూర్ణమైనదనీ, స్పష్టమైనదనీ శ్రీ మొరార్జీ అన్నారు. పైగా ఈ హామీ ఇవ్వాలని ఎవ్వరూ కోరలేదనీ, ఆయనంతట ఆయనే ఇచ్చారనీ, న్యాయశాఖామంత్రి కూడా అదే విధంగా చేశారనీ, అలా హామీ ఇచ్చినప్పుడు వారు ప్రభుత్వం తరపున ఇచ్చారనీ ఆయన వాదించారు.

సి. బి. ఐ. నివేదికను సభకు అందజేయగలమనీ, ఈ విషయమై ప్రభుత్వం సభవారి పై నమ్మకంతో వ్యవహరించగలదనీ ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ, ఈ హామీని అమలు చేయవలసిందని మాత్రం ప్రభుత్వాన్ని [illegible] కోరుతున్నానని అన్నారు. [illegible] నివేదికను చూపకుండా వారిపై నమ్మకం ఎలా చూపగలరని ఆయన ప్రశ్నించారు.

మూడు వారాలుగా ఈ వివాదం పై చర్చ జరుగుతోందనీ, ప్రభుత్వ వైఖరి కారణంగా ఈ చర్చలు ఉద్రేకాలు, గందరగోళం తప్పలేదనీ అన్నారు. తమ తీర్పు అమలు జరిగేటట్టు, చూసి సి. బి. ఐ. నివేదికను సభకు అందేటట్టు చేయవలసిందనీ, శ్రీ తుల్‌మోహన్‌రామ్ పై హక్కుల తీర్మానం చర్చకు యీ నివేదిక అత్యంత ముఖ్యమనీ శ్రీ మొరార్జీ చెప్పారు.

శ్రీ మొరార్జీ వాదనను శ్రీ మధులిమాయే (సోషలిస్టు) సమర్థిస్తూ తాము ప్రస్తావించిన కొన్ని అంశాలపై సభాపతి తీర్పుచెప్పలేదన్నారు. సభ సమావేశం జరగవలసిన రోజున కోర్టుకు వెళ్లడంలో ప్రభుత్వం ఉద్దేశం తెలుస్తోందనీ, ఈ విషయం విచారణలో ఉన్నదని ప్రభుత్వమనీ, శ్రీ తుల్ మోహన్‌రామ్ వాదించడంలో వారుభయులు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నారనీ తాము చెప్పినట్లు శ్రీ లిమాయే అన్నారు. శ్రీ తుల్ మోహన్‌రామ్ ప్రవర్తనను గురించి చర్చించడానికి నివేదిక అవసరమన్నారు.

శ్రీ జ్యోతిర్మయి బోసు (మార్క్సిస్టు)

మిగతా 4వ పేజీలో

రాష్ట్రంలో ఉపఎన్నికలు: కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిశంబరు 3: రాష్ట్రశాసన సభకు జనవరిలో జరుగనున్న నూరాడు ఉపఎన్నికలలో కాంగ్రెస్ తరపున పోటీచేసే అభ్యర్థుల విషయంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ సమర్పించిన జాబితాను కాంగ్రెసు అధిష్టానవర్గం ఆమోదించినట్లు తెలియ వచ్చింది. ఘోర్నకల్ నుంచి పోటీ చేయడానికి శ్రీ ఆర్. సురేందర్‌రెడ్డి పేరును, కోయిలకుంట్లనుంచి పోటీచేయడానికి శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి పేరును, రాయదుర్గం నుంచి పోటీ చేయడానికి శ్రీ వెంకటనారాయణ పేరును రాష్ట్ర నాయకత్వం సిఫారసు చేసివున్నది. ఈ మూడు నియోజక వర్గాలలో పోలింగ్ జనవరి 5వ తేదీన జరుగుతుంది.

—:o:—

జైపూర్, డిశంబరు 3: బోర్డ్ ప్రెసిడెంట్ XI జట్టుకు, వెస్టిండీస్ జట్టుకు మధ్య ఇక్కడ మూడు రోజులపాటు జరిగిన క్రికెట్ ఆట నేడు డ్రాగా ముగిసింది.

లోక్‌సభసభ్యత్వంనుంచి తుల్‌మోహన్‌రాం తొలగింపుకై తీర్మానాలు : చర్చకు అనుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 3: లంబుసెన్సుల కుంభకోణంలో ప్రధానవ్యక్తిగా చెప్పబడుతున్న శ్రీ తుల్‌మోహన్ రామ్‌ను లోక్‌సభ సభ్యత్వం నుంచి తొలగించాలని సూచించే పెక్కు తీర్మానాల ప్రతిపాదనకు సభాపతి అకుమతించారు.

శ్రీ తుల్‌మోహన్‌రామ్‌నేకాక, లైసెన్సుల కుంభకోణంతో సంబంధంకల ఇతర సభ్యులను కూడా లోక్‌సభ సభ్యత్వంనుంచి తొలగించాలని సి. పి. ఐ.—ఎం సభ్యుడు శ్రీ జ్యోతిర్మయి బాసు తమ తీర్మానంలో సూచించారు.

సభాపతివద్ద ఇదివరకే ఉన్న సి. బి. ఐ. నివేదిక ఆధారంగా లైసెన్సుల కుంభకోణం గూర్చి దర్యాప్తు జరిపేందుకు సభాపతి అధ్యక్షతను ఒక పార్లమెంటరీ సంఘాన్ని నియమించవలసిందని సభవారిని కోరుతూ శ్రీ బాసు మరొక తీర్మానాన్ని కూడా ప్రతిపాదించారు.

ఈ తీర్మానాలను చేపట్టేందుకు లేదీ నిర్ణయంకాలేదు.

లైసెన్సుల కుంభకోణానికి సంబంధించిన 13 తీర్మానాల ప్రతిపాదనకు సభాపతి అనుమతించారని లోక్‌సభ బులిటిన్ తెల్పింది.

ఈ తీర్మానాలను ప్రతిపాదించినవారందరూ ప్రతిపక్షాలకు చెందిన సభ్యులే. వీరిలో సోషలిస్టు, జనసంఘం, సంస్థాకాంగ్రెస్, సి.పి.ఐ, (ఎం) భారతీయ లోక్‌దల్, పి. పి. ఐ., డి. ఎం. కె. ల సభ్యులు వున్నారు.

సభవారు సి. బి. ఐ. నివేదికనే పరిశీలించాలని శ్రీయుతులు ఎ. బి. వాజ్‌పాయ్, సమర్ గుహ, నలుగురు బి. ఎల్. డి. సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాలు సూచించాయి.

శ్రీ తుల్‌మోహన్‌రామ్‌ను తొలగించాలని సూచించినవారు శ్రీయుతులు భాను, వాజ్‌పాయ్, మధులిమాయే, జగన్నాథరావు జోషి.

పార్లమెంటరీ సంఘం దర్యాప్తు జరపాలని కోరినవారిలో శ్రీయుతులు శ్యామనందన్ మిశ్రా, గుహ, ఇరాసెజియన్, హెచ్. ఎన్. ముఖర్జీ, ఎస్. ఎం. బెనర్జీ ఉన్నారు.

రాజ్యసభలో నేడే చర్చ

లైసెన్సులు కుంభకోణంపై రాజ్యసభలో రేపు చర్చ జరుగుతుంది.

ఈ విషయమై చర్చకు ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ వోరా: మెహతా సభవారికి తెల్పారు.

వాణిజ్యశాఖామంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయపైన, ప్రత్యేకించి ఏకాభిలేని మంత్రి సభానాయకుడు అయిన శ్రీ పుమాశంకర్ డిక్షర్‌పైన శ్రీ బిరేన్ ఘోష్ (సి.పి.ఐ—ఎం) హక్కుల ఉల్లంఘన నేరుకుకావడానికి ప్రయత్నించిన మిదట శ్రీ మెహతా ఈ ప్రకటన చేశారు.

ఇందులో హక్కుల ప్రసక్తి లేదని సభాధ్యక్షుడు శ్రీ బి. పి. ఛాలీ తీర్పు ఇస్తూ, ఈ విషయమై చర్చను తాము అనుమతిస్తామని తెలియచెప్పారు.

దిగువసభ లంబుసెన్సుల కుంభకోణాన్ని గూర్చి చర్చ జరిపే ముందు సి. బి. ఐ. నివేదికను సభవారి ముందు వుంచాలని శ్రీ భూపేష్ గుప్తా సహా పలువురు ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరారు.

రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలో కాంగ్రెస్‌వారికి శిక్షణ

—బారువా వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 3: అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవకాంతబారువా యివాళ సాయంత్రం హైదరాబాద్ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతోనూ మాట్లాడుతూ, క్రియాశీలక సభ్యులను రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలలో శిక్షణ యివ్వబడుతుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్ వద్ద జనవరి 7, 8, 9 తేదీలలో రాష్ట్రస్థాయి శిక్షణాశిబిరం ప్రారంభోత్సవానికి తాము రాగలమని ఆయన అన్నారు.

శ్రీ బారువా యింకా యిలా చెప్పారు: "సవరింపబడిన కాంగ్రెసు నిబంధనావళి అనుసరించి ఫిబ్రవరి 15వ తేదీలోపల 50 వేల నుంచి లక్ష మంది వరకు కాంగ్రెస్‌వారికి శిక్షణ యిచ్చి సుశిక్షితులయిన కార్యకర్తలుగా తయారుచేయబోతున్నాము. రాష్ట్ర స్థాయి శిబిరానికి మంత్రులు, పార్లమెంటు సభ్యులు, జిల్లా కాంగ్రెస్, జిల్లా పరిషత్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు (ఒక్కొక్కరు చొప్పున) వస్తారు. కాంగ్రెస్ కార్యక్రమాలన్నీ బలమైన వర్గాల సమీకరణ అభ్యుదయ కార్యక్రమాలు నిర్మాణ కార్యక్రమము వారికి తెలుపడం అవుతుంది.

కాంగ్రెస్ సంస్థలు నామమాత్రంగానే ఉంటున్నవనే విమర్శను గురించి అడుగగా, ఆ మాటకు తాము ఒప్పుకోమని, కాంగ్రెసును ఇంకా కొంత పటిష్టం చేయడం అవసరమనే మాటకు మాత్రం ఒప్పుకుంటామని ఆయన

మిగతా 5 వ పేజీలో

దాశరథికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి

న్యూఢిల్లీ, డిశంబరు 3: ఈ ఏడాది కేంద్ర సాహిత్య, అకాడమీ బహుమతులకు ఎంపిక చేయబడిన 13 గ్రంథాలు, వాటి కర్తలపేర్లను అకాడమీ నేడు ప్రకటించింది.

1971 జనవరి 1వ తేదీ నుంచి 1973 డిశంబరు 31వ తేదీవరకు భారతీయ భాషల్లో ప్రచురించబడిన గ్రంథాలకు ఈ బహుమతులు యివ్వబడ్డాయి.

తెలుగువచన గ్రంథం "తిమిరంతోసమరం"కు ఈ సారి ఈ బహుమతి లభించింది. ఈ గ్రంథాన్ని దాశరథి వ్రాశారు.

5 వేల రూపాయలకు చెక్కు, తామ్రఫలకం ఆయా గ్రంథ కర్తలకు బహుమతిగా యివ్వబడతాయి.

సి. బి. ఐ. నివేదిక సమస్యపై ప్రతిష్టంభన: తొలగింపునకు కేంద్ర మంత్రుల యోచన

న్యూఢిల్లీ, డిశంబరు 3: దిగువసభ లైసెన్సుల కుంభకోణంపై లోక్‌సభలో అధికారపార్టీకి, ప్రతిపక్షాలకు మధ్య ఉత్పన్నమైన ప్రతిష్టంభనను తొలగించడానికిగల అవకాశాలపై ప్రభుత్వానికి చెందిన సీనియర్ నాయకులు నేటిరాత్రి సమావేశమై చర్చించారు.

మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సభ్యులు శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ హెచ్. ఆర్. గోఖలే శ్రీ కొత్తరఘురామయ్యలు ఈ చర్చలలో పాల్గొన్నారు.

సి. బి. ఐ. నివేదిక సభముందుంచకపోతే పార్లమెంటులో సత్యాగ్రహం చేయడమే ప్రతిపక్షాలకు వున్నమార్గమని సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో హెచ్చరించారు.

ఆ తర్వాత సభాపతి అధ్యక్షత వహించిన వ్యవహారాల్రమాల సలహా సంఘం సమావేశంలో కూడా సి. బి. ఐ. నివేదికను సభముందుకు తెప్పించేటట్టు చూడాలని సభ్యులు పట్టుపట్టారు.

సి. బి. ఐ. నివేదికను సభముందుపెట్టకపోతే ఇక నుంచి సభాకార్యక్రమాలను ఎంత మాత్రం జరగనివ్వరాదని ప్రతిపక్షాల నాయకులు అభిప్రాయానికి వచ్చారు.

—:o:—

బీహార్ శాసనసభాపతి సభలో అల్లరి: కాల్పులు

పట్నా, డిశంబరు 3: నరాన్‌జిల్లాలోని పైర్యావర్గులు రాజేంద్ర కుషుల్ రోగులు అత్రమం పీద దాడిచేసి రాష్ట్రవర్గం కురిపిస్తున్న యువకుల గుంపును నిలదీయడానికి పోలీసులు నేడు కాల్పులు జరిపారు. పరిణామంగా ఇద్దరు గాయపడ్డారు.

రాళ్ళవర్షం మీదింగా పోలీసులు సహా అనేక మంది గాయపడ్డారు.

బీహార్ శాసన సభాపతి శ్రీ హరివాన్‌శ్ నారాయణ్ ఒక సభలో ప్రసంగిస్తుండగా 2000 మంది ఆ సభను చుట్టుముట్టి రాళ్ళు విసరడాలు మొదలెట్టారు. అక్కడున్న పి. ఎల్. సి., బి. ఎం.పి. దళాలవారు మూకను అదుపులోకెళ్ళడానికివయత్నించారు. లాఠీ ఛార్జీచేసినా లాభం లేకపోయేసరికి పోలీసులు కాల్పులు జరిపారు.

—:o:—

బస్సు బోల్తా: ముగ్గురిమృతి

ఫతేపూర్, డిశంబర్ 3: బక్కడకు 18 కిలోమీటర్ల దూరంలోని ఉత్రౌలా గ్రామం వద్ద ఒక ప్రయివేటు బస్సుబోల్తాపడి చెట్టుకు ఢీకొని అగ్నిప్రమాదానికి గురికావడంతో ముగ్గురు ప్రయాణికులు మరణించారని పోలీసులు తెలియ జేశారు. 57 మంది తీవ్రంగా గాయపడ్డారు.

హర్యానా అసెంబ్లీనుంచి మాజీ మంత్రి చంద్రావతి సస్పెన్షన్

చండీఘడ్, డిసెంబర్ 3: "సభావాయిదాకు దూషించినందుకు, శాసనసభ్యురాలుకు తగిన విధంగా మిక్కిలి బాధ్యత రహితంగా ప్రవర్తించినందుకు" హర్యానా సీనియర్ కాంగ్రెసు శాసన సభ్యురాలు శ్రీమతి చంద్రావతిని శాసన సభ సమావేశ కాలంలో ఇక మిగిలి వున్న కాలానికి సభ నుంచి వేసు సస్పెండ్ చేశారు.

అంతరంగిక శాఖ మంత్రి శ్రీ జె. ఎస్. పస్సాల్ ప్రతిపాదించిన తీర్మానాన్ని పురస్కరించుకుని ఈ సస్పెన్షన్ జరిగింది.

రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రిగా ఉన్న శ్రీమతి చంద్రావతిని ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ ఇటీవల బర్తరఫ్ చేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు విద్యార్థుల ఆందోళన

విజయవాడ, డిసెంబరు 3: విశాఖఉక్కు ఆంధ్రుల హక్కు. ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే సాగాలి అని కోరుతూ నేడు పట్టణంలోని విద్యార్థులు వూరేగింపు జరిపారు.

విశాఖపట్టణంఉక్కుకర్మాగారం ఏర్పాటులో జరుగుచున్న జాప్యానికి నిరసనగా విద్యార్థులు నేడు తరగతులకు హాజరుకాలేదు.

పోలీసువారి ముందు అనుమతి లేకుండా వూరేగింపులు, బహిరంగసభలు జరుపరాదని నిషేధం ఉత్తర్వులు అమలులో ఉన్నాయి.

తరగతుల బహిష్కరించి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి విద్యార్థులు ప్రదర్శన జరుపుతుండగా ఏలూరురోడ్డులో గల చుట్టుగుంట ప్రాంతంలో పోలీసులు ఆక్రమంగా [illegible] ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థి నాయకులు శ్రీ హరిప్రసాద్, ఫ్రాంసిస్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హరిప్రసాద్, ఫ్రాంసిస్ మరి 11 మందిని అరెస్టుచేశారన్నారు. విద్యార్థులు తరగతుల బహిష్కరణ ప్రశాంతంగా సాగిందన్నారు.

విజయవాడ

విజయవాడలోని సయిద్ అప్పలస్వామి కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షప్రధాన్ ఆధ్వర్యంలో విద్యార్థులు సమావేశమై విశాఖపట్టంలో ఉక్కు కర్మాగారాన్ని వెంటనే ఏర్పరచాలని తీర్మానం చేశారు. జరుగుతున్న ఆలస్యం పట్ల నిరసన తెలియజేయడానికి కళాశాలను నేడు మూసివేశారు.

ఆగిరిపల్లి

స్థానిక శ్రీ మార్కండేయ సంస్కృత కళాశాల విద్యార్థులు విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణం సత్వరం జరుగాలి కోరుతూ నేడు తరగతులు బహిష్కరించారు. అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కళాశాలకు సెలవు ప్రకటించారు. ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో ప్రభుత్వం అశ్రద్ధకు విద్యార్థులు నిరసన తెలియజేశారు.

భీమవరం

ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటులో జరుగుచున్న జాప్యానికి నిరసనగా ఎల్. ఎల్. డి. ఎన్. కళాశాల, కె. బి. జె. కళాశాల విద్యార్థులు నేడు తరగతులకు హాజరు కాలేదు. పురవీధుల వెంట వూరేగారు. మిగతా విద్యా సంస్థలను మూయించారు.

నూజివీడు

బాపట్ల ఆర్ట్స్, సైన్స్ కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు, వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు విశాఖపట్నం ఉక్కుఫ్యాక్టరీనిర్మాణాన్నికోరుతూ నమ్మె చేశారు.

గుంటూరు

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం నిర్మాణ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా గుంటూరులోని అన్ని కళాశాలల విద్యార్థులు నేడు తరగతులకుగైరు హాజరయినారు. హిందూ కళాశాల సెంటర్‌లో పోలీసులు అనుమతి లాఠీచార్జీ జరిపినట్టు, విద్యార్థులు చెబుతున్నారు. లాఠీచార్జీబాధ్యులయిన వారిపై చర్యతీసుకోవాలనివారు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఇంటర్మీడియెట్, డిగ్రీ విద్యార్థుల సమస్యలకు సానుభూతిగా అన్ని కళాశాలల విద్యార్థులు

(మిగతా 5వ పేజీలో)

స్మగ్లర్లతో నాయకుల సంబంధాల దర్యాప్తుకు ఉన్నతస్థాయిసంఘం: వాజ్‌పాయ్ కోరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 3: దొంగచాటురవాణాదార్లలో రాజకీయ నాయకులకు, అధికారులకు గల సంబంధాలను గురించి దర్యాప్తు జరపడానికి ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని జనసంఘం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపాయ్ నేడు లోక్‌సభలో కోరారు.

అంతరంగిక భద్రతా పరిరక్షణ (సవరణ) అర్డినెన్స్, కోర్టుకు వెళ్లడానికి దొంగ చాటు రవాణాదారులకు హక్కు లేకుండా చేసే రాష్ట్రపతి ఉత్తర్వులపట్ల, ఆమోదం తెలుపుతూ తాము ప్రతిపాదించిన తీర్మానా[illegible] ఆయన ప్రసంగించారు.

అర్థిక సంబంధమయి[illegible]రాల విషయం[illegible] కటినమయిన చర్య తీసు[illegible] అధికారం ప్రభుత్వానికి సంతరింప చేసే నిమిత్తం సమగ్రమైన శాసనం తీసుకురావలసిందని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

అంతరంగిక భద్రతా పరిరక్షణ శాసనం (మైసా) క్రింద ప్రభుత్వానికి సర్వాధికారాలు యివ్వడానికి ఏలులేదని, ఆ అంతరాలను దుర్వినియోగపర్చడం జరుగుతున్నదని శ్రీ వాజపాయ్ విమర్శించారు.

[illegible] రవాణాదార్లపై ఆరోపణలను బుద్ధిపూర్వకంగా అస్పష్టంగా ఉంచడం జరుగుతున్నదని, ఫలితంగా కోర్టులో వారిని వదలిపెట్టేస్తున్నదని ఆయన ఆరోపించారు. దొంగచాటు రవాణాదార్లపై దృఢంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం గట్టిగా అనుకొనడంలేదని తాము అనుమానపడుతున్నామని ఆయన అన్నారు.

సమ్మె నోటీసు రద్దు చేస్తేనే చర్చలు : విద్యున్మండలి సిబ్బంది కోర్కెలపై ప్రభుత్వం వైఖరి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 3: సమ్మె నోటీసును ఉద్యోగులు వెంటనే ఉపసంహరించుకుంటేనే విద్యుచ్ఛక్తి మండలి, వారితో సంప్రదింపులు కొనసాగించాలి అనే వైఖరిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించడంతో విద్యుచ్ఛక్తి మండలి ఉద్యోగులు, పాలకవర్గం మధ్య వివాద పరిష్కారావకాశాలు సన్నగిల్లిపోయాయి.

ఈ పరిస్థితి దృష్ట్యా అటు ఉద్యోగవర్గాలు సమ్మె సన్నాహాలు పూర్తి చేసుకుంటుండగా, ఇటు ప్రభుత్వపక్షం సమ్మె జరగకుండా అరికట్టడానికి ప్రత్యామ్నాయ చర్యలతో సిద్ధమవుతున్నది.

ఈనెల 11 వ తేదీనుంచి విద్యుత్మండలి ఉద్యోగులు తమ కోర్కెల సాధనకోసం నిరవధిక సమ్మె జరపాలని నిర్ణయించినట్లు విషయం తెలిసిందే.

ఈ వివాద విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ టి. రాజారావు నేటి మధ్యాహ్నం పత్రికా ప్రతినిధులకు వివరించారు. ఉద్యోగులు సమ్మె నోటీసు ఉపసంహరించుకుంటేనేగాని విద్యుచ్ఛక్తి మండలితో, ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు కొనసాగ వీల్లేదని కోరరాదని తాము దీర్ఘంగా చెప్పివున్నామన్నారు.

శ్రీ రాజారావు ఆంధ్ర మొదలు గంటన్నర సేపు సచివాలయంలోని తమ కార్యాలయంలో విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ నార్ల రాఘవరావు, కార్యదర్శి శ్రీ ఉమాపతి, సి. డబ్ల్యు. డి. శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ చాలపతిరావు ప్రభుత్వంతో ఉద్యోగం వివాద విషయమై చర్చలు జరిపారు.

ఉద్యోగులు సమ్మె నోటీసును ఉపసంహరించుకొనని పక్షంలో, విద్యుచ్ఛక్తి మండలి సర్వీసులు అత్యవసర సర్వీస్‌గా ప్రభుత్వం ప్రకటించి వుపసంహరించి, ప్రభుత్వ పరిస్థితి క్లిష్టంగా పరిణమిస్తుందని ఉద్యోగులు గుర్తుంచాలని మంత్రి కోరారు. "ఉద్యోగులు నాయకులలో సద్భావన లేకపోయినందుకు మేము అడుగుతున్నాము" అని ఆయన అన్నారు.

పాలకవర్గంలో సద్భావన కలగాలని మీరు కోరకపోతే లేదా అని ఒక విలేకరి అనగా, చేతనాలతో రోటుపాటుపంటి సహేతుకమైన ఇబ్బందులను పరిష్కరించడానికి విద్యుత్మండలి ఎప్పుడూ సిద్ధమేనని మంత్రి అన్నారు. శాసన సభలో తాను చేసిన వాగ్దానాలు విద్యుత్మండలి అమలు పరచడం లేదనేమోనని శ్రీ రాజారావు అంటే, "ఎస్. ఎం. ఆర్. ఉద్యోగులను తొలగించే ప్రతిపాదన ప్రస్తుతానికేలేదు" అని మాత్రమే తాను అన్నాను చెప్పానని, ఇప్పటి పరిస్థితి వేరుగా వున్నదని ఆయన జవాబిచ్చారు.

ఉద్యోగులు సమ్మె జరిపే పక్షంలో వచ్చే పరిణామాలను ఎదుర్కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని, అయితే ఉద్యోగులు ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితులను గమనించి సమ్మె చేయబోరని తాను విశ్వసిస్తున్నానని మంత్రి అన్నారు.

సమ్మె జరిగే పక్షంలో ప్రజలు పోర్సు వహించి ప్రభుత్వంతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కోర్టు వ్యవహారాలలో సంస్కరణలు : సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 3: దేశంలో కోర్టు వ్యవహారాలు విలంబనరాకుండాను, ఖర్చులు తగ్గడానికి వీలుగాను సంస్కరణలు తీసుకురావడం అవసరమని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది.

పన కోర్టులలో వాదప్రతివాదాలలో కాలహరణం జరుగుతున్నదని ఈ సంస్థలు కూడా సంస్కరించాలనిన్యాయమూర్తులు వి. ఆర్. కృష్ణఅయ్యర్, పి. కె. గోస్వామి, ఎ. న. గుప్తాలుగల ధర్మాసనం సూచించింది. విదేశాలలోని కొన్ని పద్ధతులను పనం అనుసరించడం వున్నారు.

బ్రిటిషరూ కేసుల విషయంలో కూడా మన కోర్టులలో వాదప్రతివాదాలకు ఎక్కువ సమయం తీసుకోబడుతున్నదని, ఆధునిక న్యాయశాస్త్ర పద్ధతులకు ఇది నిరుద్ధంగా వున్నదని వారు పేర్కొన్నారు.

సాంఘిక సమస్యలను పరిష్కరించడంలో కీర్తిగాంచిన వాదప్రతివాదాలవల్ల న్యాయంజరుగుతోందని భావించడం పొరబాటేనని ప్రజలు మాత్రమే కాదు, యిప్పుడు న్యాయశాస్త్ర సామర్థ్యం తగ్గిపోతుందన్న విషయాన్ని కోర్టులవల్ల సహాయంతో తలుగలేని ప్రయోజనాలు అధికమవుతుండడం విషయాన్ని గుర్తించాలని వీరు అన్నారు.

బీహార్‌లో రెండు ప్రభుత్వ వైద్యశాలలకు లభ్యమయిన నిజమైన విషయమై పబ్లిక్ వివాదం పై ఇచ్చిన తీర్పులో వారు పై విషయాలు తెలియ జేశారు. అయితే కేసు 1972 నాటిది.

హైకోర్టులకు సలహాలు

హైకోర్టులు సుప్రీంకోర్టు అధికారాలు కలిగివున్నట్టయితే, ప్రభుత్వం పట్టవుండే పీ

చేనేత వస్త్రాల కొనుగోలు: ప్రభుత్వ సహాయానికి విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 3: చేనేత సహకార సంఘాలవారిదగ్గర, చేనేతవారిదగ్గర నిలువ ఉన్న రెండుకోట్ల రూపాయల విలువగల నేత వస్త్రాల కొనుగోలుకు ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ ఆర్. తిరుపతిరావు విజ్ఞప్తి చేశారు. ఇందునిమిత్తం ప్రభుత్వం ఋణం లివ్వాలన్నారు. తూర్పు గోదావరిలో 50 వేలమంది పిగ్గాలపై జీవిస్తున్నారన్నారు.

చేనేత వస్త్రాలనిలువలలోను, మిల్లు వస్త్రాల మార్కెట్ ధరలు తగ్గడంవల్ల నేలాది మంది నేతపనివారు నిరుద్యోగులయినారని తూర్పు గోదావరి జిల్లా సరిషర్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఇ. పి. డి. కె. సత్యనారాయణరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చేనేత వస్త్రాలనిలువల విడుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకుని పారిశ్రామికులకు తోడ్పడాలని ఆయన కోరారు.

చేనేత వస్త్రాల నిలువలవల్ల ఏర్పడిన పరిస్థితి పట్ల తూర్పు గోదావరి జిల్లా చేనేత కాంగ్రెసువారు ఆందోళన వ్యక్తపరచారు. పెద్దాపురంలో జరిగిన సమావేశానికి శ్రీ కృష్ణ వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ముప్పిన రామారావు, చల్లా రాజారావు, కె. శంకరయ్య, సి హెచ్. సూర్యనారాయణ, నాగమల్లేశ్వరరావు, అల్లిక సుబ్బన్న ప్రగడకోటయ్య ఎం. ఎస్. సి. ప్రభృతులు హాజరయినారు వడ్డీలేని స్వల్పరాలికబుణాలు ఎక్కువ సహకార సంఘాలకు మంజూరు చేయాలని కోరారు. (స్వ.వి.)

—:o:—

పోడుసాగు విరమణకు పథకం

ఖమ్మం, డిసెంబరు 3: గిరిజనులు పోడు పద్ధతి వ్యవసాయం విరమించడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని పరిశీలిస్తున్నదని సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఇక్కడ పేర్కొన్నారు. ఈ పథకంకు ప్రారంభంలో రు. 50 లక్షల కేటాయిస్తారన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు కార్మికుల సమస్యలపై కార్మిక మంత్రి చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 3: శ్రీశైలం ప్రాజెక్టులో పని చేసే కార్మికుల సమస్యల పరిష్కారానికిగాను కార్మిక మంత్రి శ్రీ అంజయ్య యిటీవల ఇక్కడ తమచాంబర్‌లో అధికారుల, కార్మిక ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

కార్మికుల కాలనికి వెంటనే మంచినీటి సరఫరా చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. కార్మికుల దినసరి వేతనం రు.3 నుంచి రు. 6 కు పెంచే విషయం వెంటనే నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంలో అవసరమైన వివరాలు తీసుకోవలసిందిగా పి. డబ్ల్యు.డి. శాఖ కార్యదర్శిని, చీఫ్ ఇంజినీర్‌ను కోరారు.

ఎస్. ఎం. ఆర్. కార్మికులు 5 సంవత్సరాలు సర్వీసుగల వారికి వర్క్‌చార్జ్‌డ్ సిబ్బందిగా పరిగణించాలని, ప్రాజెక్టు కార్మికులకు. నిర్మాణ భత్యం యివ్వాలని, ఎస్. ఎం. ఆర్ సిబ్బందికి చెడు వాతావరణ భత్యం మంజూరు చేయాలని కరువుభత్యం పెంచాలని కార్మిక ప్రతినిధులు సూచించారు.

సమావేశానికి పి. డబ్ల్యు. డి. కార్యదర్శి శ్రీ గోపాలకృష్ణ, పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్‌ఇంజినీర్ శ్రీ ఆర్. ఎల్. రాజు జాయింట్ లేబర్ కమీషనరు, ప్రాజెక్టు జాతీయ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు శ్రీ ఎం. నాసర్‌బేగ్ (శాసన సభ్యుడు), జి. వి. ఆంజనేయశర్మ (శాసన సభ్యుడు) సర్వశ్రీ ఎస్. దేవారావు, బి. సూరకాజు, ఎస్. అజీముద్దీన్, ఎస్. బ్రహ్మం, కె. వెంకటస్వామి, ఎస్. ఎం. షరీఫ్ హాజరయ్యారు.

బట్ల పెనుమర్రులో సహకార రైస్‌మిల్లుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. శాసనసభ సభ్యుడు శ్రీ సోమేశ్వరరావు కూడా ఈ చిత్రంలో వున్నారు.

రాబడి పన్ను శాఖ అసిస్టెంట్ కమీషనర్ల ఖాళీలు భర్తీ: ఎంపిక జాబితా హైకోర్టుచే కొట్టివేత

హైదరాబాదు, డిసెంబరు 3: రాబడి పన్నుశాఖ అసిస్టెంట్ కమీషనర్ల పదవులకు ప్రమోషన్ విషయమై ఈ శాఖ ప్రమోషన్ నిర్ణాయక సంఘం తయారు చేసిన ఎంపిక జాబితాను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ డి. చిన్నప్పరెడ్డి తోసివేశారు.

శ్రీ జి. రామనాథన్, మరో ఐదుగురు దాఖలు చేసిన రిట్ దరఖాస్తును న్యాయమూర్తి అమోదిస్తూ, ఆఫీస్ మాన్యుల్ రెండవ సంపుటం 1 వ సెక్షన్ 3 (బి) అధ్యాయం 2 (బి) పేరా, మాన్యుల్ రెండవ సంపుటం 1 వ సెక్షన్ 2 (సి) అధ్యాయం 18వ పేరా ప్రకారం ఈ పదవులలో భాగీలన్ పూర్తి చేయవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు.

దరఖాస్తుదారులకు తాత్కాలికంగా అసిస్టెంట్ కమీషనర్లుగా ప్రమోషన్ ఇచ్చారు. కాని వారి సీనియారిటీ బాగా దెబ్బతిన్నదని న్యాయమూర్తి పేర్కొన్నారు.

దరఖాస్తుదారులలో ఇద్దరిని— శ్రీ ఎస్. బాలసుబ్రహ్మణ్యం, శ్రీ కె. జె. రెడ్డి— ఎంపిక జాబితా కారణంగా తిరిగి క్రింది పదవులకు పంపివేయడం జరిగింది. వీరిని అసిస్టెంట్ కమీషనర్లుగా తిరిగి నియమించాలని కోర్టు ఆదేశించింది.

విజయవాడ వార్తలు

ఆంధ్రలోని అన్ని వర్గాల ప్రజలు శ్రీ జయప్రకాశ్ ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తూ, పాట్నాలో జె. పి. స్వైనా, విద్యార్థుల స్వైనా జరిపిన లాఠీచార్జి, పి. ఆర్. పి. దమనకాండ నిరసిస్తూ, 'బీహార్‌డే' జరుపవలసిందిగా దక్షిణ భారత సజాస్వామ్య రక్షణ సమితి కార్యదర్శి శ్రీ బిపిన్‌చంద్ర పాల్, విజయవాడ ప్రజాస్వామ్య రక్షణసమితి నాయకులు డా. ఎం. డి. రామారావు సంయుక్తంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

* * *

అప్రెంటిస్ చేస్తున్న విద్యార్థులు, అప్రెంటిషిస్ రాక స్టైపెండు పని చేస్తున్న విద్యార్థులు, ఐ. టి. ఐ. లో ట్రయినింగ్ అవుతున్న విద్యార్థులు సమావేశమై అప్రెంటిస్ అలవెన్సు పెంచాలని, ఈ సంవత్సరం మార్చిలో గ్రాంటు చేసిన స్కాలర్‌షిప్‌లను వెంటనే మంజూరు చేయాలని, ఐ. టి. ఐ.లో సీట్లు పెంచి, ప్రతి తాలూకాలో ఐ. టి. ఐ. సెంటర్లు నెలకొల్పాలని, స్టైఫండు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని తీర్మానించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టి ఉద్యోగావకాశాలు పెంచాలని, విజయవాడ సిటీబస్సులను జాతీయం చెయ్యాలని కూడా తీర్మానాలు చేశారు.

తమ కోర్కెల పై ప్రభుత్వం నెల రోజులలోగా ఒక నిర్దిష్ట ప్రకటన చెయ్యకపోతే, అన్ని పట్టణాలలోని అప్రెంటిస్ విద్యార్థులను సమావేశపరచి, సమ్మె తేది నిర్ణయించడం జరుగుతుందని, సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ గంగాధరరావు తెలియజేశారు. సమావేశానికి 60 మంది విద్యార్థులు హాజరైనారు.

* * *

విజయవాడ కమ్మర్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ వారు సమావేశమై తాత్కాలికంగా వారిని కార్యనిర్వాహక వర్గంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: శ్రీ కె. భగవాన్ దాసు, ఉపాధ్యక్షుడు: శ్రీ పి. ఎస్. రామచంద్రమూర్తి, కార్యదర్శి: శ్రీ హెచ్. నారాయణమూర్తి, సంయుక్త కార్యదర్శి శ్రీ పి. గోపాలరావు, కోశాధికారి శ్రీ ఎస్. సుబ్బారావు.

* * *

ఆంధ్రప్రదేశ్ ఫిరేషన్ టెలిఫోన్ గుమాస్తాలు విజయవాడ పి. డబ్ల్యు. డి. కాంప్లెక్స్‌లో ఒక సంఘముగా సమావేశమై వారికి గత పే కమీషన్ రిపోర్టులో జరిగిన అన్యాయమును సవరించి, వారిని 1961 సం.రమునకు ముందు ఉన్న హోదాకు, దానికి సరితూగు స్కేలును పరిదిద్దవలసిందిగా చీఫ్ ఇంజినీరును, పే కమీషన్‌ను కోరారు. ఈ సమావేశమునకు రాష్ట్ర ఫిరేషన్ కార్యదర్శి శ్రీ అవ్వారి శివానందశర్మ అధ్యక్షత వహించారు. ఈ సంఘమునకు 74—75 సం. రమునకు శ్రీ పి. జవరాలుకృష్ణ అధ్యక్షులుగను, శ్రీ మక్బూల్ సాహెబ్‌ను సహాధ్యక్షులుగాను, శ్రీ సయ్యద్ మస్తాన్‌ను కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

* * *

పట్టణమధ్యబంధ్ కార్మిక సంఘం వారు, కార్మికనాయకులైన సోమిసదిన్నా విజయవాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించబడిన సందర్భంగా సన్మానం చేశారు. సన్మాన సభకు శ్రీ దమ్మాలపాటి రామారావు అధ్యక్షత వహించారు. శ్రీ ఆకుల వెంకటరత్నం స్వాగతం చెప్పారు. కృష్ణాజిల్లా ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ పాండురంగారెడ్డి సభ ప్రారంభించారు. సభలో శ్రీ లాంపిళ్ల సయ్యద్ అబ్బాస్సాబు, శ్రీ ఇబిళ్ల సింహాచలం, సిటీ కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ ఉప్పులూరి మల్లికార్జున శర్మ, ఉంగుట్ల రామచంద్రరావు, పి. వి. కోటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు. సంఘ కార్యదర్శి శ్రీ సుభాషిసింహాచలం, పాలకమండలి వారికి సూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీ ఇబిళ్ల సింహాచలం సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ చిన్నా సన్మానానికి కృతజ్ఞత తెలిపారు. ముద్దాడి ఆదినారాయణ వందన సమర్పణ చేశారు.

* * *

ప్రభుత్వరంగసంస్థల నిర్వహణలోతెస్తున్నులు పరిశీలించే రెజిస్ట్రేషన్ సంఘంవారు ఉయ్యూరు పంచదార మిల్లును, ఇబ్రహింపట్నం థర్మల్ స్టేషన్ స్థలాన్ని సందర్శించారు. శ్రీ రాజ రామనాథం నాయకత్వం వహించారు.

ఆర్. టి. సి. వర్క్‌షాపు, టైర్ రిట్రేడింగ్ వర్క్‌షాపు కూడా సందర్శించారు. డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ పి.వి.అనంత్, డివిజినల్ కంట్రోలర్ శ్రీ వెంకటరమణ సంఘంవారికి స్వాగతం చెప్పారు.

పాల ప్రాజెక్టును సంఘంవారు సందర్శించారు. డా. సంజీవరెడ్డి వారికి వివరాలను తెలియజేశారు.

కృష్ణా బరాజు చెక్ పోస్ట్ వద్ద చెక్ పోస్ట్ సిబ్బంది తోడ్పాటులో స్పెషల్ డిప్యూటీ తహసిల్దారులు శ్రీ అప్పల వెంకటేశ్వర్లు, శ్రీ పి. నారాయణరావులు 70 బస్తాల యూరియా, నాలుగు బస్తాల ఉప్పుడు రవ్వ పట్టుకున్నారు. లారీలో జింకు రేకుల కింద ఈ సరుకు రవాణా చేస్తున్నారు. సరుకుకు బిల్లులేదు. సరుకు విలువ ఎనిమిది వేలు ఉంటుందని అంచనా.

* * *

జర్నలిస్టుల నేషనల్ యూనియన్ రాష్ట్ర శాఖ సమావేశం యిటీవల ఇక్కడ జరిగింది. శ్రీ కందర్ప రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

ప్రూఫ్‌రీడర్లకు బేసిక్ వేతనం సీ క్లాసు అంతకు తక్కువవాటిలో రు. 250గా ఉండాలని ఎ, బి క్లాసులలో రు. 350గా ఉండాలని కోరారు.

జర్నలిస్టులందరికీ నెలకు రు. 30 రాత్రి అలవెన్సు, రు. 15 ప్రయాణ అలవెన్సు నెలకు యివ్వాలని కోరారు.

జర్నలిస్టుల గృహాల నిర్మాణానికి యోజనా మాన్యాలవారు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. శ్రీ ఎం. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

* * *

విజయవాడ నగర బస్తీలోని రెండు జూద గృహాలపై విజయవాడ పట్టణ పోలీసులు దాడి చేసి 20 మందిని పట్టుకున్నారు. డబ్బు కూడా పట్టుకుని నాలుగవ అదిషనల్ మేజిస్ట్రేట్ కోర్టులో కేసు పెట్టారు. సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. సత్యనారాయణ బృందం దాడులు నిర్వహించారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. రామచంద్రులు పర్యవేక్షణ చేశారు.

* * *

విజయవాడ పుష్పమ్మలోయలో సిల్—పోస్ట్ ఆఫీసు నిర్మాణం ప్రారంభించింది.

* * *

ఎం. ఎస్. ఆండ్ ఎస్ డిప్లొమా కోర్సు అను మాత్రచే నడిపిన ఒక డాక్టరు బి. ఎ. ఎం. ఎస్. అను డిగ్రీ కోర్సును చదివినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని ఆ డాక్టరును తాను ఫిరాలో చేశామని విజయవాడ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు తెలియజేస్తున్నారు. ఆ డాక్టరు తన సరసాటుకు పశ్చాత్తాపం వ్యక్తపరచి ఇక ముందు ఇలా చేయనని హామీ ఇచ్చారని విద్యార్థి సంఘ అధ్యక్షుడు తెలియజేస్తున్నారు.

కబడ్డీ పోటీలో ఖమ్మం జోన్ గెలుపు

కాకినాడ, డిసెంబరు 3: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ ఆటల పోటీలో బాలుర కబడ్డీలో ఖమ్మం జోన్ గెలుపొందింది. బాలికల కబడ్డీ పోటీలో నెల్లూరు జట్టు విజయం సాధించింది. ఫుట్‌బాల్‌లో నిజామాబాదు జట్టు విజయం సముపార్జించుకుంది. కో—కో నెల్లూరు జట్టు గెలుపొందింది.

బహుమతి ప్రదానోత్సవ సభకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ ఏ. ఎస్. రంగాచారి అధ్యక్షత వహించారు. శ్రీమతి కె. తారాదేవి బహుమతులు అందజేశారు. జిల్లా విద్యాధికారి శ్రీ ఎ. వి. ఎస్. ఎస్. మూర్తి స్వాగతం చెప్పారు. జిల్లా క్రీడామండలి కార్యదర్శి హెచ్‌దాలో పోటీకు సూపరింటెండెంట్ శ్రీ ఎ. పి. రాజన్ నివేదిక సమర్పించారు. క్రీడల పోటీలో 260 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

శ్రీ ఎ. వి. ఎస్. ప్రసాద్, శాసనసభ్యుడు శ్రీ కె. ప్రభాకరరావు ప్రసంగించారు.

భూసంస్కరణలు అమలు జరుపుతున్న సందర్భంలో గ్రామాలలో ఆటస్థలాలకు కొంత భూమిని కేటాయించాలని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు సూచించారు.

అమలాపురంలో స్టేడియం నిర్మాణానికి జిల్లా పరిషత్‌వారు రు. 50 వేలు కేటాయిస్తారని ఆయన ప్రకటించారు.

జిల్లా క్రీడామండలి వారు కాకినాడలో రు. 125000 వ్యయంతో యీత కొలను నిర్మిస్తారు. శ్రీ ఎం. జోగయ్య వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

—:o:—

సన్నకారు రైతులకు ఎక్కువ పరపతిసౌకర్యం

కాకినాడ, డిసెంబరు 3: సన్నకారు రైతులకు ఎక్కువగా పరపతి సమకూర్చవలసిందిగా బ్యాంకు సూపర్‌వైజరుల సమావేశములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారబ్యాంకు అధ్యక్షులు శ్రీ అక్కిరాజు వాసుదేవరావు చెప్పారు. పాడి పశువుల కొనుగోలుకు, అభివృద్ధి కార్యక్రమాలకు బలహీన వర్గాలకు మధ్యతరహా ఋణాలు ఎక్కువగా యివ్వాలన్నారు.

రాబోయేకాలంలో రు. 32 లక్షలు ఋణంగా యివ్వడం లక్ష్యంగా పేర్కొన్నారు.

కాకినాడ కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె. హేమాద్రి స్వాగతం చెప్పారు. జిల్లాకలెక్టరు శ్రీ సి. ఎస్. రంగాచారి సమావేశానికి హాజరయారు. (స్వ.వి)

శ్రీరంగపట్నంలో 15 ఇండ్లు దగ్ధం

కోరుకొండ, డిసెంబరు 3: ఇక్కడకు సమీపంలో గల శ్రీరంగపట్నంలో అగ్ని ప్రమాదం సంభవించి 15 పూరి—మిద్దెలుండ్లు దగ్ధమైనాయి. ఆహార ధాన్యాలు బూడిద పాలయాయి. 26 కుటుంబాలవారు నిరాశ్రయులయారు. అగ్ని మాపకదళం మంటలను ఆర్పారు.

గోదావరిలో లక్షమంది స్నానం

రాజమండ్రి, డిసెంబరు 3: కార్తీక పౌర్ణిమ, గ్రహణం సందర్భంగా యిక్కడి పవిత్ర గోదావరి జలాలలో లక్షమంది స్నానాలు చేశారు.

ఆకివీడు సమితిలో ఎరువుల పంపిణీకి ఏర్పాట్లు

ఆకివీడు, డిశంబరు 3: పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు సమితిలో దాన్యా పంటకు ఎరువులు సరఫరా చేసే విధానం గురించి నిర్ణయం గైకొనుటకు ఏర్పాటుచేసిన సభకు సమితి అధ్యక్షులు శ్రీ పి. వి. ఎల్.తిమ్మరాజు అధ్యక్షత వహించారు. సభలో సమితి బి. డి. ఒ. శ్రీ యం. చంద్రశేఖరరావు వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీయుతులు కె. సుబ్బారెడ్డి, యు. కృష్ణప్రసాద్, ఎ. సూర్యారావు, రమణారావు మొదలగునారు మాట్లాడారు. సభానంతరం వ్యవసాయ విస్తరణాధికారులు పత్రికా విలేకరులతో హామ్లాడుచూ ఈ సంవత్సరం 67 వేల యకరాలకు దాన్యా సాగుకు ప్రభుత్వము అంగీకరించారని యకరానికి 60 కిలోల నత్రజని ఇవ్వమని ఆర్డరు యివ్వారని ప్రస్తుతం యకరం ఒక్కంటికి 30 నత్రజని ఇస్తున్నామని, ఇప్పటికి సుమారు 40 వేల యకరాలకు ప్రభుత్వ కోటా ఇచ్చియున్నామని తెలియ జేస్తూ అధిక దిగుబడి వరి వంగడాలుగా జయ 3626, రత్న4—14 మొదలగు విత్తనాలను దాన్యా పంటకు వేశారని వివరించారు. (స్వ.వి)



పక్కలగడ్డ పాలసేకరణ కేంద్రం భవనం. నవంబరు 29న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ వ్యవహారం: లోక్‌సభలో పరిశ్రమలమంత్రి శ్రీ పయి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 3: కాంగ్రెసుపార్టీ కోశాధికారి శ్రీ టి.హనుమంతరావు కిష్టిత్తు, రు. 10 లక్షలు ఇచ్చినట్లుగా ఆరోపణ చేయబడిన్నదని, కర్నూలులోని 'బ్రిటిష్ ఇండియా 'కార్పొరేషన్'' లిమిటెడ్ సంస్థ గురించి ప్రధానికి సర్వోదయ కార్యకర్త కుమారి సరోజ ఫిర్యాదు చేశారన్న విషయాన్ని నిన్న లోక్‌సభలో పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఏ. పయి నిరాకరించారు.

103 జవుళి మిల్లుల జాతీయీకరణను దారితీసిన అర్జెంటెన్సు స్థానే బిల్లుపై చర్చకు శ్రీ పయి జవాబిస్తూ, అవిశ్వాస తీర్మానాభావే ఉద్యోగాలైన కుమారి సరోజ, శ్రీ దీక్షిత్ పైన గాని, లేక మరి యే మంత్రి పైన గాని ఎట్టి ఆరోపణని చేయలేదు అని పేర్కొన్నారు.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ లిమిటెడ్. కాస్పూరు నిర్వహించబడుతున్న తీరు గురించి ఆ సర్వోదయ కార్యకర్త ఫిర్యాదు చేసి వున్నారు అని శ్రీ పయి పేర్కొన్నారు.

ఈ విషయంలో చర్య అవసరం అయితే, "అత్యంత కఠినమైన చర్య గైకొనబడుతుందని కూడా మంత్రి ప్రకటించారు.

కొన్ని పరిశ్రమలు పనిచేసే తీరు గురించి పరిశీలించడం జరుగుతున్నది. అవసరం అయితే కొన్ని దర్యాప్తులు కూడా జరుగుతాయని శ్రీ పయి అన్నారు.

కాస్పూరులోని బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ అవినీతికర పద్ధతుల గురించి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి కుమారి సరోజ వ్రాసిన లేఖ నకలును జతచేసి. తాను ప్రధాన మంత్రికి ఒక లేఖ వ్రాశామని శ్రీ లిమాయే, పేర్కొన్నారు. ఈ అవినీతి చర్యలు ఉన్ని, రంగులు, రసాయనాలు తదితర పదార్థాల కొనుగోలు, ఏజెంట్ల నియామకాలు సహా ఆ కార్పొరేషను అన్ని కార్యకలాపాలకు సంబంధించి సాగించబడ్డాయని, శ్రీ లిమాయే పేర్కొన్నారు

శ్రీ దీక్షిత్ స్వయంగా వచ్చి సభవారికి తనపై ఆరోపణగురించి జవాబిచ్చివుండవలసిందని ఒకదశలో శ్రీ లిమాయే గట్టిగా పేర్కొనగా, శ్రీ దీక్షిత్ ఆయన ఏమి చెప్పవున్నారో అదే చెప్పారనీ, కాని శ్రీ దీక్షిత్ తరువున మాత్రం తానుమాట్లాడలేదనీ, శ్రీ పయి పేర్కొన్నారు ఆయనను సభకు రమ్మని జవాబివ్వాలనీ నేను నిర్బంధం. చేయలేను" అని శ్రీ పయి అన్నారు.

హైదరాబాద్‌లో సంజీవయ్య విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 3: కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషుడు శ్రీ దామోదరం సంజీవయ్య స్మృతికి శ్రద్ధాంజలిగా లిబిడ్స్‌లోని తాజమహల్ హోటల్ ఎదురుగా కింగ్. కోఠి చౌకులో ఆయన నిలువెత్తు విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని పురప్రముఖుల సంఘం నిశ్చయించింది.

సంఘం కన్వీనర్ శ్రీ ఎస్. టి. రాజు ఈ విషయం ప్రకటిస్తూ, శ్రీ సంజీవయ్య నిజమయిన జాతీయ నాయకుడని పేర్కొన్నారు. ఈ విగ్రహావిష్కరణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య కేంద్రాలను, దేశంలోని వివిధ ప్రాంతాలను సర్యటించాలని ఆయన సంకల్పించారు.

—:o:—

అయిభీమవరంలో ఎర్లీ దాన్యా శిక్షణ

ఆకివీడు, డిశంబరు 3: పశ్చిమ గోదావరి జిల్లా, సాంద్ర వ్యవసాయ పథకము వారిచే ఆకివీడు సమితికి చెందిన అయిభీమవరం గ్రామములో గ్రామాభివృద్ధి అధికారులకు రైతులకు ఎర్లి దాన్యా గురించి శిక్షణ కార్యక్రమములు నిర్వహించారు.

ఈ సందర్భమున ఏర్పాటు చేసిన సభకు అయిభీమవరం ఉపసర్పంచ్ శ్రీ పెనుమత్స సుబ్బరాజు అధ్యక్షత వహించారు. సహాయ వ్యవసాయ డైరెక్టరు. శ్రీ వి. దక్షిణామూర్తి ఎర్లీ దాన్యా దీని సాగులోని నిర్వహణ పద్ధతులు వివరణగా ఉపన్యసించారు. ఆకివీడు సమితి బి. డి. వో. శ్రీ యం. చంద్రశేఖరరావు, వ్యవసాయ విస్తరణాధికారి, శ్రీ యు. కృష్ణప్రసాద్ మొదలగు వారు ఎరువులు సంపిణీ కార్యక్రమము వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ కె. సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు. శిక్షణ కార్యక్రమములు అనంతరం పెరవలి సమితికి చెందిన గ్రామాభివృద్ధి అధికారుల బృందమువారిచే శ్రీ సత్యనారాయణరెడ్డి దర్శకత్వంలో "మధుర క్షణాలు" అను వ్యవసాయ విజ్ఞాన ప్రచార హాస్య నాటిక ప్రదర్శించి రైతులను ఆనందింప జేసిరి. (స్వ.వి)

ప్రకటన

ఆంధ్రులారా "భాగ్యలక్ష్మి" 5 టికెట్లకునాలు లిజిస్టర్ పోస్టులో రు. 6—50 లు పంపిన వారికి కంటి తడుడీ అమ్మవారి ప్రసాదంతో పదహారులు. 100 టికెట్లకు వెల రు.90/—

S.M. Ramaswamy, Agent, A.P. State Lottery, Nirvalur, Kancheepuram Tq. (Via) Karaipettai-631552, Tamilnadu.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. DS/W/BZA/24/74

ఈ క్రింద తెలియ పర్చిన పనులకు తేది: 30—12—1974 మ. 3 గంటల వరకు వేర్వేరుగా సీల్డు పబ్లిక్ టెండర్లు ఈ క్రింది సంతకపు దారునివే స్వీకరింపబడును.

టెండరు నెంబరు	పని పేరు	సుమారు పరిమాణము	సుమారు విలువ	ధరావతు
		ఘ.మీ	రూ.	రూ.
396.	సామర్లకోట—మల్లవరం స్టేషన్ల మధ్య కి. మీ. 630.6 నుండి 651.22 వరకు డవున్ లైను ట్రాకు పొడవునా 40 ఎం. ఎం. గేజిలో గట్టి, మన్నికైన రాతికంకరను సరఫరా చేసి లాట్లు కట్టుట.	3940	1,57,600	3940
397.	మల్లవరం —అప్పవరం స్టేషన్ల మధ్య కి.మీ. 651.22 నుండి 665.71 వరకు అప్ అండ్‌డవున్ లైన్లు రెండింటి పొడవునా 40 ఎం.ఎం. గేజిలో గట్టి, మన్నికైన రాతికంకరను సరఫరా చేసి లాట్లు కట్టుట.	3920	1,56,800	3920
398.	అప్పవరం — తుని స్టేషన్ల మధ్య కి.మి.665.71నుండి 674.12 వరకు అప్ లైను పొడవునా 40 ఎం. ఎం. గేజిలో గట్టి మన్నికైన రాతికంకరను సరఫరా చేసి లాట్లుకట్టుట.	1275	51,000	1275
399.	పశివేదల— మూరంపల్లి స్టేషన్ల మధ్య కి. మీ. 554.0 నుండి 567.26 వరకు అప్ అండ్ డవున్ లైన్లు రెండింటి పొడవునా 40 ఎం. ఎం. గేజిగల గట్టి, మన్నికైన రాతి కంకరను సరఫరా చేసి,లాట్లు కట్టుట.	3810	1,52,400	3810
400.	పశివేదల నుండి. కొవ్వూరు చివర గోదావరి వంతెన అప్రోచ్ వరకు కి.మీ.567.26నుండి574.99 వరకు అప్ అండ్ డవున్ లైన్లు రెండింటి పొడవునా 40 ఎం.ఎం. గేజి గట్టి, మన్నికైన రాతి కంకరను సరఫరా చేసి, లాట్లు కట్టుట.	1415	56,600	1415
401.	రాజమండ్రి—కడియం స్టేషన్ల మధ్య కి. మీ. 578.12 నుండి 588.0 వరకు అప్ అండ్ డవున్ లైన్లు రెండింటి పొడవునా 40 ఎం. ఎం. గేజి, గట్టి, మన్నికైన రాతి కంకరను సరఫరా చేసి, లాట్లు కట్టుట.	2115	84,600	2115
402.	పూళ్ళ—ఉంగుటూరు, మూరంపల్లి — నిడదవోలు స్టేషన్ల మధ్య మెయిన్ లైను ట్రాకు పొడవునా కి.మీ. 513.0 నుండి 522.0 వరకు, 548.0 నుండి 554.2 వరకు 40 ఎం. ఎం. గేజిగల గట్టి మన్నికైన రాతి కంకరను సరఫరా చేసి లాట్లు కట్టుట.	4325	1,73,000	4325
403.	ఏలూరు — పూళ్ళ స్టేషన్ల మధ్య మెయిన్ లైను ట్రాకు పొడవునా కి.మీ. 492.0 నుండి 494.0 వరకు, 504.0 నుండి 508.0 వరకు 40ఎం.ఎం. గేజి గల గట్టి, మన్నికైన రాతి కంకరను సరఫరా చేసి లాట్లు కట్టుట.	2175	87,000	2175
404.	తేలప్రోలు — పవర్‌పేట స్టేషన్ల మధ్య మెయిన్ లైను ట్రాకు పొడవునా కి.మీ. 459.93 నుండి 486.6 వరకు 40 ఎం. ఎం. గేజి గట్టిదైన మన్నికైన రాతి కంకరను సరఫరా చేసి లాట్లు కట్టుట.	1496	59,840	1496
405.	తేలప్రోలు — విజయవాడ స్టేషన్ల మధ్య మెయిన్ లైను ట్రాకు పొడవునా కి.మీ. 430.0 నుండి 459.93 వరకు 40 ఎం. ఎం. గేజిగల గట్టిదైన మన్నికగల రాతి కంకరను సరఫరా చేసి లాట్లు కట్టుట. (పది బిడుములు మాత్రం)	964	38,560	964

టెండరు ఫారములు ఒక్కొక్కటికి రు. 10.00 (పది రూపాయలు మాత్రం) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్ బ్రాంచి) దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారి ఆఫీసులో పొందవచ్చును. టెండరు ఫారములు పోస్టులో పొందదలచినప్పుడు రు.12.00 (పన్నెండు రూపాయలు) మాత్రం చెల్లించవలెను. టెండరు షెడ్యూళ్ళ ఖరీదును డివిజనల్ క్యాషియర్ (పే), దక్షిణ మధ్య రైల్వే విజయవాడవారికి లేదా దక్షిణ మధ్య రైల్వేలోని ఏ స్టేషను మాస్టరుకైనను చెల్లించి, వారి నుంచి పొందిన రసీదును టెండరు ఫారముల కొరకు దాఖలు చేయు అభ్యర్థనకు జతపర్చి పై తెలియ పర్చిన ఆఫీసుకు పంపవలెను. అభ్యర్థనలో టెండరర్లు తమ పేరు, పూర్తి చిరునామా వ్రాయవలెను. టెండరు ఫారముల ఖరీదు తిరిగి యివ్వబడదు.

(1) టెండరు ఫారములు జారీయుటకు ఆఖరుతేది పోస్టుద్వారా: 21-12-74
ఖర్చున: 27—12—74

(2) ధరావతు డబ

అన్నపూర్ణ ❁ చిత్తూరు ❁ బాంబే డైయింగ్ ప్రత్యేక షోరూమ్

KANTA CHAP

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
*
బి. వి. సుందరరాజులు
చెట్టి
జనరల్ మర్చంట్
రామరోయిల్ స్ట్రీట్
చిత్తూరు

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
★
కె. ఎన్. జగన్నాధం
చెట్టి అండ్ సన్స్
జనరల్ మర్చంట్స్
తిరుపతి రోడ్,
పుత్తూరు, చిత్తూరు జిల్లా

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
*
నటకల నారాయణ
చెట్టి అండ్ సన్,
రామనాధం చెట్టి
పీస్‌గూడ్స్ మర్చంట్స్
బజార్ స్ట్రీట్,
చిత్తూరు

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు!
★
ఆర్. కె. శ్రీరాములు
హోల్‌సేల్ ఫుడ్‌గ్రైన్స్
రిటైల్ మర్చంట్స్
బజార్ స్ట్రీట్,
చిత్తూరు

బాంబే
డైయింగ్
ఇంకొక క్రొత్త
ప్రత్యేకమైన
షాపును
ప్రారంభిస్తున్నామని
ప్రకటిస్తున్నారు

నేడే ప్రారంభము!

అన్నపూర్ణ

బాంబే డైయింగ్ షోరూమ్
11-8-14 పాత తాలూకా కచేరి వీధి
చిత్తూరు (ఆంధ్రప్రదేశ్)

ఒకటో రకమైన సూటింగులు, చొక్కా గుడ్డలు, చీరలు, గౌను గుడ్డలు, ఫర్నిషింగ్స్, దుప్పట్లు, తువ్వాళ్లు, టేబుల్ గుడ్డలు, బ్లాంకెట్లను మా ప్రత్యేకమైన షాపులో చూడండి.

బాంబే డైయింగ్

నేడే ఉదయం 9-00 గంటలకు ప్రారంభం!
శ్రీ పి. చిన్నమరెడ్డి (ల్యాండ్‌లార్డ్, పెరియంబాడి, చిత్తూరు జిల్లా)
ప్రారంభోత్సవం చేస్తారు.
ముఖ్య అతిథి: శ్రీ బి. బి. నాయక్, సేల్సు ఎగ్జిక్యూటివ్, బాంబే డైయింగ్.
మొదటి కొనుగోలుదారులు: శ్రీ నటకల రామనాధంచెట్టి మరియు
శ్రీ బి. వి. సుందరరాజులుచెట్టి
ఈ ప్రత్యేక బాంబే డైయింగ్ షోరూమ్
నేటి తరంవారికి అందమైన వస్త్రాలనందిస్తుంది.
చీరెలు, సూటింగులు, షరింగులు, డ్రెస్ వస్త్రాలు పసందైన డిజైనులు,
రంగులలో మిల్లురేట్లకు లభిస్తాయి!

అన్నపూర్ణ
11-8-14, పాత తాలూకా కచేరి వీధి, చిత్తూరు ఫోను: 337
ఎల్లరకు సుస్వాగతం!

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు!
★
చల్లూరు సత్యనారాయణ
చెట్టి అండ్ బ్రదర్స్
హైరోడ్డు, చిత్తూరు

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
*
వి. కృష్ణమూర్తి
గుప్త అండ్ సన్సు
బజారు వీధి,
చిత్తూరు (ఆం.ప్ర)

'అన్నపూర్ణ'కు
శుభాకాంక్షలు!
*
ఎస్. సుధాకర్ రెడ్డి
బజార్ స్ట్రీట్,
చిత్తూరు

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
★
బయ్యా మెడికల్స్
బజార్ స్ట్రీట్,
చిత్తూరు (ఆం.ప్ర)

'అన్నపూర్ణ'కు
మా
శుభాకాంక్షలు
*
టి. నాగిరెడ్డి & కో.
మాదాకోయిల్ స్ట్రీట్,
చిత్తూరు.

'అన్నపూర్ణ'కు
శుభాకాంక్షలు
*
పి. సత్యం పోన్: 410
ఫెర్టిలైజర్ ఏజెంట్
హైరోడ్, చిత్తూరు

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
●
కూనా బ్రదర్స్,
మండి మర్చంట్స్,
మండి వీధి, చిత్తూరు

'అన్నపూర్ణ'కు శుభాకాంక్షలు
✦
ఎ. టి. ఎం. రంగ
రామానుజం, B.A. BL.
అడ్వొకేట్,
చిత్తూరు. ఫోన్: 712

'అన్నపూర్ణ'కు
శుభాకాంక్షలు
చల్లగండ్ల
శ్రీనివాసులు చెట్టి
ప్యారిస్ ఫెర్టిలైజర్స్ ఏజెంట్
బజార్ స్ట్రీట్,
నాగలాపురం, చిత్తూరు

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
★
వి. భాస్కర్ నాయుడు
అండ్ కో
హైరోడ్,
చిత్తూరు

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
*
బి. టి. ఎం.
క్లాత్ ఎంపోరియం
హోల్‌సేల్ క్లాత్ మర్చెంట్స్
పాతతాలూకాకచేరి వీధి
చిత్తూరు

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
*
ఆర్. దొరైస్వామి
జనరల్ మర్చెంట్
నాగలాపురం,
చిత్తూరు జిల్లా

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
—✦—
శ్రీరామా అండ్ కో..
జనరల్ మర్చంట్స్ అండ్
కమీషన్ ఏజెంట్స్
కోడూరు (కడప జిల్లా)

'అన్నపూర్ణ'కు మా శుభాకాంక్షలు
కె. గోపాల్ చెట్టి అండ్ సన్స్
జనరల్ మర్చంట్స్,
పుత్తూరు పోస్టు, చిత్తూరు జిల్లా

'అన్నపూర్ణ'కు శుభాకాంక్షలు
పి. వెంకటరమణయ్య చెట్టి
ఫెర్టిలైజర్ డీలర్
చిత్తూరు

'అన్నపూర్ణ'కు శుభాకాంక్షలు
ఎ. కె. మునస్వామి
జనరల్ మర్చంట్
పుత్తూరు, చిత్తూరు జిల్లా

'అన్నపూర్ణ'కు శుభాకాంక్షలు
—*—
ఆర్. భక్తవత్సలం
బజార్ స్ట్రీట్, చిత్తూరు.

'అన్నపూర్ణ'కు శుభాకాంక్షలు
వి. కె. సుబ్రమణ్యా చెట్టి
ఫుడ్‌గ్రైన్స్, ఫెర్టిలైజర్స్ అండ్ జనరల్ మర్చంట్స్
శేషాపిరన్ స్ట్రీట్, చిత్తూరు

'అన్నపూర్ణ'కు శుభాకాంక్షలు
రంగా జనరల్ స్టోర్స్
పుత్తూరు
ప్రొపయిటర్: కె. కళ్యాణం చెట్టి

జూలూరి వీరేశలింగం కమర్షియల్ కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్‌కు [కోస్తా ప్రాంతం మినహా] బాంబే డైయింగ్ డిస్ట్రిబ్యూటర్లు
"జూలూరి మాన్షన్" పి. బి. నెం. 1615, జనరల్ బజార్, సికింద్రాబాద్ ఫోన్: 72333

"అన్నపూర్ణ", చిత్తూరు వారిని బాంబే డైయింగ్ ప్రత్యేక షోరూమ్‌గా మేము నియమిస్తూ వారికి ఈ శుభసమయంలో హృదయపూర్వక అభినందనలందజేస్తున్నాం

'అన్నపూర్ణ'కు మా శుభాకాంక్షలు
మెస్సర్స్ పన్నాలాల్ అండ్ కో
ఫైనాన్షియర్స్
కందప్పమొదలిస్ట్రీట్, సౌకార్‌పేట, మద్రాస్-600001

'అన్నపూర్ణ'కు శుభాకాంక్షలు!
టి. కె. సంపత్, బి. కామ్, బి. ఎల్,
శ్రీమతి లీలా సంపత్ బి. ఎస్ సి. బి. ఎల్.
అడ్వొకేట్లు, జండా స్ట్రీట్, చిత్తూరు.

'అన్నపూర్ణ'కు మా శుభాకాంక్షలు
ఒ. గోపాలకృష్ణన్
జనరల్ మర్చెంట్
శేషాపిరన్ స్ట్రీట్, చిత్తూరు.

'అన్నపూర్ణ'కు మా శుభాకాంక్షలు
కనకదుర్గ ట్రేడింగ్ కంపెనీ
రైస్ కమీషన్ ఏజంట్లు
పార్కు రోడ్, విజయవాడ-1

'అన్నపూర్ణ'కు
శుభాకాంక్షలు
యం. రమాదేవి
ల్యాండ్‌లార్డ్,
మానేపల్లి, తూ॥ గో॥ జిల్లా

'అన్నపూర్ణ'కు మా శుభాకాంక్షలు
పాదర్తి బాలయ్య అండ్ కంపెనీ
రైస్ కమీషన్ ఏజెంట్స్
ఏలూరు

'అన్నపూర్ణ'కు మా శుభాకాంక్షలు!
బాలాజీ స్టోర్స్,
జనరల్ మర్చెంట్స్
బజార్ స్ట్రీట్, చిత్తూరు.

'అన్నపూర్ణ'కు మా శుభాకాంక్షలు!
ఎస్. సి. కృష్ణయ్య చెట్టి
జనరల్ మర్చెంట్స్ అండ్ ఫైర్ వర్క్స్ డీలర్స్
చిత్తూరు

'అన్నపూర్ణ'కు మా శుభాకాంక్షలు
పుట్టా గోపాలకృష్ణయ్య
రైస్ మర్చంట్స్,
కల్లూరు.

* 'అన్నపూర్ణ'కు శుభాకాంక్షలు *
ఎం. కె. మావుళ్ళయ్య
రైస్ కమీషన్ ఏజెంట్
కాకినాడ (తం.ప్ర)

'అన్నపూర్ణ'కు మా శుభాకాంక్షలు
కుంపట్ల రామారావు,
రైస్ అండ్ ప్యారీ కమీషన్ ఏజెంట్,
అమలాపురం (ఆం.ప్ర)

'అన్నపూర్ణ'కు శుభాకాంక్షలు
నుద్దాల రాధయ్య, రాజా మీరయ్య,
జనరల్ కమీషన్ ఏజంట్సు,
టవునిస్‌పేటు, నెల్లూరు (ఆం.ప్ర)

'అన్నపూర్ణ'కు
మా శుభాకాంక్షలు
దొగుపర్తి నరసింహులుశెట్టి అండ్ సన్స్,
రైస్ మర్చంట్,
అన్నాపిళ్ళై వీధి - మద్రాసు-1.

'అన్నపూర్ణ'కు మా శుభాకాంక్షలు
వి. దామోదర నాయుడు అండ్ బ్రదర్స్
కమీషన్ ఏజెంట్స్ అండ్ జాగరీ మర్చెంట్స్
చిత్తూరు

'అన్నపూర్ణ'కు
శుభాకాంక్షలు
పి. కృష్ణమూర్తి గుప్తా,
రైస్ మర్చంట్,
చిత్తూరు ఫోన్: 732

B.A.P.

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. కార్తిక బ సంవత్సరం: 1974వ సం. డిసెంబరు 4 బుధవారం బుధః బ. సంవత్సరం: ఉ. 9.22 పుష్యమి: ఉ. 6.59, ఆశ్లేష: తె. 5.16, వర్జ్యం: సా. 6.52 మొదలు 8.21 వరకు.

1974వ సం. డిసెంబరు 5 గురువారం గురః బ. షష్ఠి: ఉ. 6.58, నక్షత్రం: తె. 4.43, మఘ: రా. 3.42, వర్జ్యం: సా. 4.29 మొదలు 5.59 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒడులేయని యొవరించిన
పరవర యుత్సియము తన మనంబునకును దా
వొరుంకు నని సేయకునికి
పరాయణము పరమ ధర్మవదముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. కార్తిక బ. పంచమి: బుధవారం

జమ్మూ సమావేశం

—:o:—

జమ్మూలో జరిగిన జనసంఘం సమావేశంలో కాశ్మీరు భవిష్యత్తు పట్ల ఆందోళన ప్రకటించబడింది. కాశ్మీరు ఎప్పుడూ భారతదేశంలో ఒక భాగమేనని జనసంఘం నాయకుడు శ్రీ వాజపేయీ గుర్తు చేశారు. కాశ్మీరు నాయకుడు షేక్ అబ్దుల్లా కూడా తమ రాష్ట్రం భారతదేశం నుంచి విడిపోవాలనే ధోరణి ప్రమాదకరమని హెచ్చరించారు. ఆయన హెచ్చరికలో జమ్మూ, లడక్, కాశ్మీరు మూడు భాగాలూ విడదీయరాదన్న సూచన కూడా ఉంది. దీనికి సంబంధించిన విషయం తమకి ఇప్పుడు లేని పరిష్కారం ఒకటి తయారు కావచ్చునని ఒకవయిపు జనసంఘం వారు, మరొకవయిపు షేక్ అబ్దుల్లా అనుమానపడుతున్నారని ఊహించవచ్చు. మహమ్మదీయులే అత్యధిక సంఖ్యాకులుగా ఉన్న కాశ్మీరులో జనసంఘం సమావేశం జరుగటం గమనించతగిన విషయం. ఎన్నో సంవత్సరాలు కారాగారవాసం అనుభవించిన షేక్ అబ్దుల్లా తమ రాష్ట్రం భారతదేశంలో భాగంగా ఉండటం వలన లౌకిక విధానాలకి బలం చేకూరుతుందనటం కూడా గమనించతగిన విషయమే. అయితే జనసంఘం సమావేశంలో దేశాన్ని ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలకే ఎక్కువ ప్రాముఖ్యత లభించింది. ఇది సముచితమే అనాలి. భారత దేశాన్ని పీడిస్తున్న సమస్యలన్నిటి లోనూ ఆర్థిక సమస్యలే ఎక్కువ ప్రమాదకరమయినవి. ఈ రకంసమస్యలు ప్రాంతీయ దురభిమానాలని రెచ్చగొట్టటానికి సయితం ఉపయోగపడుతూ ఉంటాయి. ఇటీవల జరిగినదంతా దీనికి నిదర్శనం. జమ్మూ సభలలో పరపతి స్తంభన కొంత విమర్శకి గురి అయింది. నేటి పరిస్థితులలో అప్పు పుట్టడం తేలిక అయినట్లయితే ద్రవ్యోల్బణం ఉపశమించే అవకాశాలు తగ్గవచ్చు. భారతదేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులలో ప్రధానమయినది అనవసరమయిన ప్రభుత్వాధికారం అంటే అతిశయోక్తి కాదు. "కంట్రోళ్ల" పేర అన్ని రకాల అభివృద్ధి కుంటుపడుతోంది. రాజకీయాలలో ఏర్పడే పరిణామాలు వీటిని అధికం చేసే ప్రమాదం లేకపోలేదు. వీనిని గుర్తించినవారు "ఏకేంద్రీకరణం"గురించి మాట్లాడటంలో ఆశ్చర్యం లేదు. ఉద్ఘాటనలు, హెచ్చరికలు క్రమంగా వాటి ప్రభావాన్ని కోలుపోతున్నాయి.

ఇద్దరు వ్యోమగాములతో రష్యా వ్యోమనౌక ప్రయోగం

మాస్కో, డిసెంబర్ 3: వచ్చే వేసవిలో అమెరికన్ వ్యోమగాములతో కలిసి లోదసిలో వ్యోమ నౌకలో అనుసంధాన కార్యక్రమం నిర్వహణకు రంగం సిద్ధంగా వున్నట్లు, అన్నీ సక్రమంగా వున్నట్లు ఋజువు చేయడానికి సోవియట్ యూనియన్ నిన్న ఇద్దరు వ్యక్తులతో వ్యోమ నౌకను లోదసిలోకి ప్రయోగించింది.

1975 జులైలో జరప తలపెట్టిన చరిత్రాత్మకమైన అంతర్జాతీయ వైజ్ఞానిక వ్యోమనౌకల అనుసంధాన కార్యక్రమానికి సన్నాహంగా గత 12 మాసాలలో రష్యా నాలుగు సార్లు వ్యోమ నౌకలను ప్రయోగించిందని పరిశీలకులు చెప్పారు.

వ్యోమ నౌక ప్రయోగించబడిన తర్వాత 79 నిముషాలలోనే దీని ప్రయోగాన్ని గురించి టాస్ వార్తా సంస్థ ప్రకటించడం తమ వ్యోమ నౌకల ప్రయోగ పద్ధతులు, రాకెట్ భద్రత పట్ల సోవియట్ విశ్వాసానికి సూచనగా భావించబడుతున్నది.

అమెరికన్లతో కలసి సంయుక్తంగా లోదసి యాత్రల నిర్వహణకు అనువుగా రూపొందించిన ఆధునిక పద్ధతులను పరీక్షించడానికి సోయుజ — 16 లో ఇద్దరు అనుభవజ్ఞులైన వ్యోమగాములు పంపబడినట్లు టాస్ వార్తాసంస్థ తెలిపింది.

అన్‌టోలీఫిలిప్‌చెంకో, నికోలయ్‌రుకావిన్‌కోవ్‌లు ఈ సోయుజ్— 16 వ్యోమనౌకలో వెళ్లారు.

ఈ ఇద్దరు వ్యోమగాములు బాగా వున్నారని, భూమి ఉపరితలం పాటోలు తీయడం, శాస్త్రీయ, సాంకేతిక పరిశోధన వంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించారని టాస్ తెలియజేసింది.

అమెరికా— రష్యాల సంయుక్తంగా నిర్వహించ తలపెట్టిన లోదసి యాత్రలో ప్రయోగించే వ్యోమనౌకలను పోలి ఈ సోయుజ్—16 వుంది. సోయుజ్—16తో భూమి మీద కంట్రోలు కేంద్రంతోడియా, టెలిమెజిన్ కమ్యూనికేషన్లు నిర్వహిస్తున్నదని టాస్ వెల్లడించింది.

—:o:—

వెంటనే శాసనసభ సమావేశం జరుపాలి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 3: శాసన సభ శీతాకాల సమావేశం వెంటనే జరుపాలని సోషలిస్టు డెమొక్రాట్ ఫ్రంట్ నాయకుడు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి చేశారు.

విశాఖ ఉక్కు కర్మాగారం, ఎరువుల కొరత, ధాన్యం లెవీ, ఇష్టస్థలాలు, భూముల పట్టాలు వంటి ముఖ్య సమస్యలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అనేకమైన సవరణ బిల్లులు కూడా ఉన్నాయన్నారు.

రెజిస్ట్రేషన్లను ప్రభుత్వం నిమ్మరిస్తూన్న తీరు పట్ల ప్రజాస్వామ్యంలో విశ్వాసంగల ప్రజానీకంకు కనువిప్పు కలుగుతున్నదన్నారు.

సవరణ బిల్లులను బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదిస్తే ఆ సమావేశాలు చాలకాలం సాగాలయన్నారు. చర్చకు ఎక్కువ వ్యవధి ఉండదన్నారు. బిల్లులు ఆమోదించేవరకు పంచాయితీరాజ్ సంస్థలకు, సహకార సంఘాలకు ఎన్నికలు జరుగవన్నారు. ఎన్నికలు జరుపకుండా వాటిని ప్రత్యేక అధికారుల అదీనంలో వుంచడం అంత విజ్ఞతగల విషయం కాదన్నారు.

—:o:—

రష్యన్ పోలియో మందులో లోపంలేదు: రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 3: రష్యానుంచి దిగుమతి చేసుకున్న పోలియోమందును గురించి ప్రభుత్వానికి ఫిర్యాదు ఏదీలేదని, దానిని సక్రమంగా నిర్వచేయక పోవడంవల్ల మందులో శక్తి తగ్గిపుండవచ్చునని ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఈ విషయంపై శ్రీ హర్షదేవ్ మాలవీయ, మరి ఆరుగురి సవాధాన తీర్మానానికి డాక్టర్ కరణ్‌సింగ్ సమాధానమిస్తూ, సోవియట్ యూనియన్‌నుంచి వచ్చిన పోలియో మందు చాలా సంతృప్తికరంగా వున్నట్లు కనుగొనబడిందని, ఇది ఒక డోస్ 50 పైసల ఖరీదు మాత్రమేనని, పిల్లలకు దీనిని ఇవ్వడం చాలా తేలిక అని చెప్పారు.

సమయంవచ్చినప్పుడల్లా రష్యానుపిమర్శించడానికి మన దేశంలో కొందరు ప్రయత్నిస్తున్న కారణంగా ప్రభుత్వం నిర్దిష్టమైన సమాధానం ఇవ్వాలని శ్రీ మాలవీయ కోరారు. సక్రమంగా నిర్వహించిన పోలియో మందు ఇచ్చినప్పటికీ బాధ్యతలేకుండా, ఈ లోపాన్నిగురించి మొదట కనుగొన్నట్లయితే తెలియాలని కూడా ఆయన కోరారు.

నౌకా దళ దినోత్సవం

విశాఖ - తూర్పుతీర రక్షణ నౌకా స్థావరం

(దేశం నావికా దినోత్సవాన్ని డిశంబరు 4 న జరుపుకుంటోంది. ఈ సందర్భంలో తూర్పు తీర నౌకా రక్షణ స్థావరంగా విశాఖపట్నానికి వున్న ప్రాధాన్యాన్ని, ఈ రక్షణ కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలను వివరించే ప్రత్యేక వ్యాసాన్ని ఈ దిగువ ప్రచురిస్తున్నాం. —సం)

ఆంధ్రపత్రిక విలేఖరి

తూర్పు తీర రక్షణ నౌకా దళానికి విశాఖపట్నం ప్రధాన కేంద్రం. ఈ కేంద్రం క్రింద తూర్పు తీరాన వున్న రక్షణ నౌకా స్థావరాలే కాక, అండమాన్, నికోబార్ దీవులలో వున్న రక్షణ నావుకా స్థావరాలు కూడా ఉన్నాయి. రక్షణ నౌకలకు ఆశ్రయంగానే కాక, యుద్ధ నౌకలు జలాంతర్గాముల మరమ్మత్తుకి అత్యాధునిక సదుపాయాలు కూడా ఇక్కడ సమకూర్చబడ్డాయి. ఇక్కడ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలతో కూడిన "నావల్ డ్రైడాక్" నిర్మాణంలో వుంది. ఇది పూర్తి అవగానే భారత నౌకా దళం అవసరాలను పూర్తిగా తీర్చగల అతి భారీ డ్రైడాక్‌గా రూపొందగలదు.

ప్రస్తుతం వున్న సదుపాయాలకి తోడు ఇక్కడ యుద్ధ నావుకల మరమ్మత్తు సాంకేతిక శిక్షణ కేంద్రాల సముదాయం కూడా నిర్మాణంలో వుంది. ఈ కేంద్రాల సముదాయానికి "ఇ ఎస్. ఎస్. శాతవాహన" అనే నామకరణంచేయడం తెలుగు వారికి గర్వకారణం. శాతవాహన సామ్రాజ్య వైభవం తెలుగువారి సొత్తు. తెలుగు నాడుని సుమారు నాలుగు దశాబ్దాల పాటు పరిపాలించిన ఈ శాతవాహనుల పేరు ఈ ప్రాంతానికి పెట్టడం ఎంతయినా సముచితంగా వుందని అనవచ్చు. ఇక్కడ యుద్ధనావుకలు,జలాంతర్గాముల మరమ్మత్తు చేయడంలో సాంకేతిక శిక్షణ ఈయబడుతుంది. ఈ శిక్షణ కేంద్రాల సముదాయం త్వరలోనే పని ప్రారంభిస్తుంది. ఈ సముదాయం వలన ఈ ప్రాంతం యువకులకు అనేక మందికి ఉద్యోగావకాశాలు కూడా వుండగలవు.

ఇక్కడ నావికులకూ, ఆఫీసర్లకూ వసతి సౌకర్యాలు కల్పించుటకు భారీ ఎత్తున గృహ నిర్మాణం కార్యక్రమం చేపట్టబడింది. అప్పుడే 325 మంది నావికులు నివసించడానికి గృహాలు నిర్మించారు. ఇది రాక మరి కొన్ని భవనాలు నిర్మించడానికి నావికుల వినోద కార్యక్రమాల కోసం ఒక కేంద్రం స్థాపించడానికి కూడా పని ప్రారంభం అయింది. నావికాధికారుల కుటుంబాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి కూడా భవన సదుపాయాలు కల్పించబడుతున్నాయి. ఇవిగాక ఇండోర్ గేములు నిర్వహించుటకు ఇటీవల ఒక ఆడిటోరియం నిర్మించబడింది.

ఉద్యోగుల బాలబాలికలకు విద్యా సౌకర్యాలు కూడా ఎక్కువగా సమకూర్చబడుతున్నాయి. ప్రస్తుతం వున్న కేంద్రీయ విద్యాలయం కాక మరొక కేంద్రీయ విద్యాలయం స్థాపించనున్నారు. ఇవి రెండూ 1500 మంది విద్యార్థులకి విద్యావకాశాలు కల్పిస్తాయి. ఇదిగాక 600 మంది బాలబాలికలకు ఒక కిండర్ గార్డెన్ స్కూలు కూడా స్థాపించడానికి పని ప్రారంభం అయింది.

ఈ నావికా దినోత్సవం విశాఖపట్నంలో డిసెంబరు 1 నుంచి 7 వ తారీఖువరకూ జరుపుతాయి. ఈ రోజులలో నౌకా స్థావరంలో వున్న నావుకలను అలంకరించి పట్టణంలోని పురజనులు, విద్యార్థులు, స్త్రీలు చూడడానికి అనుమతిస్తారు. క్రిందటి సంవత్సరం ఈ సందర్భంగా విశాఖ పట్నంలో ని సుమారు 13,000 మంది పౌరులు నావుకాస్థావరానికి వెళ్లి భారత తీర రక్షణలో నౌకాదళం నిర్వహిస్తున్న విశిష్ట సేవను తెలుసుకున్నారు. రక్షణ దళాలు దేశ రక్షణకు సబ్బుతున్న కృషి ఎటువంటిదో ప్రజానీకానికి తెలియచేయడం ప్రజాస్వామ్యంలో ప్రధాన కర్తవ్యం అని తూర్పు తీర నావుకాదళాధికారి వైస్—అడ్మిరల్ కులకర్ణి ఈ వారం ప్రారంభంలో పత్రికా విలేఖరులతో జరిపిన ఇష్టాగోష్ఠిలో తెలియచేశారు.

జయప్రకాశ్ పైదాడి: హర్యానా అసెంబ్లీలో రభస

చండీఘర్, డిసెంబరు 3: నవంబరు 27 వ తేదీన శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌పై, కురుక్షేత్రంవద్ద జరిగినట్టుగా ఆరోపించబడిన దాడి గురించి ఒక సవధాన తీర్మానానికి హర్యానా విధాన సభ సభాపతి, శ్రీ సరూప్ సింగ్ నిన్న అనుమతి ఇచ్చారు.

ప్రభుత్వం తన సమాధానాన్ని 3 వ తేదీన ఇవ్వగలదని ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ సభకి తెలియచేశారు.

అనంతరం, వాయిదా తీర్మానాన్ని సవధాన తీర్మానం క్రిందికి మార్చుతూ, సభాపతి చేసిన నిర్ణయానికి నిరసనగా జనసంఘ సభ్యుడు శ్రీ రామలాల్, బి. ఎల్. డి., సంస్థా కాంగ్రెస్ పార్టికి చెందిన మరో అయిదుగురు సభ్యులూ, సభనుంచి వాకవుట్ చేశారు.

సవధాన తీర్మానం అయితే, ప్రభుత్వం చెప్పే విషయం మాత్రమే వెలుగులోకి వస్తుందనీ ప్రతిపక్షంవారు ఏమీ చెప్పే అవకాశం వుండదనీ శ్రీ రావ్‌లాల్ అంతకిముందు పేర్కొన్నారు.

బి. ఎల్. డి. నాయకులు శ్రీ చంద్రం శ్రీరావ్‌లాల్‌ని సమర్థిస్తూ వాయిదా తీర్మానం ద్వారా మాత్రమే విషయం, నవ్యంగా, సాకల్యంగా సమంజసంగా, సక్రమంగా చర్చించబడుతుందని అన్నారు.

సభాపతి ప్రతిపక్షవాదన నిరాకరించారు. తమ రూలింగ్ అయిన తర్వాత ఇంతా లుట విషయం చర్చించే వీలులేదని సభాపతి అన్నారు.

ఈ సమయంలో శ్రీ చంద్రం, సభాపతితో "మీరు సభ అధిపతి (మాస్టర్) కాదు" అన్నారు. ఈ మాటకి ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ అభ్యంతరం చెప్పారు.

ఈ మాటను రికార్డునుంచి తొలగించరాదనీ, శ్రీ చంద్రంపై హక్కుల తీర్మానం తెచ్చి, సభాపతిని ధిక్కరించినందుకు తగిన పాఠం నేర్పి ఎట్లా మసలుకోవాలో చెపుతామనీ శ్రీ బన్సీలాల్ పేర్కొన్నారు.

ఆ మీదట, జనసంఘ సభ్యులు శ్రీ రావ్‌లాల్, శ్రీ శివరామశర్మ, బి. ఎల్. డి. సభ్యులు శ్రీ చంద్రం, శ్రీ దల్‌సింగ్, సంస్థా కాంగ్రెసు సభ్యులు శ్రీ వీర్‌చంద్, శ్రీ గణపతిరాయ్ సభ నుంచి వాకవుట్ చేశారు.

జె.పి.మీద జరిగిన దాడి: ఆరోపణలకు హర్యానా మంత్రి ఖండన

చండీఘర్, డిసెంబరు 3: సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ ఒక ప్రదర్శనలో ప్రసంగించడానికినవంబరు 27 వ తేదీన కురుక్షేత్రానికి వెడుతుండగా ఆయనను కర్నాల్‌వద్ద హత్యచేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నినదన్న ఆరోపణలు పూర్తిగా తప్పని హర్యానా ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ కె. ఎల్. పోస్వాల్ నేడు తెల్పారు.

ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు చాంద్‌రామ్ (డి. ఎల్. డి.) రావ్‌లాల్, శివరామ్‌శర్మ (జనసంఘం) శాసనసభలో ప్రతిపాదించిన ఒక సవధాన తీర్మానంపై చర్చకు శ్రీ పోస్వాల్ సమాధానం చెబుతూ, కర్నాల్, ఎన్. డి. ఎం. ఇందు నిమిత్తం ముప్పయిన్ ఉద్యోగులను వినియోగించారనడం కూడా పొరపాటేనని అన్నారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజ నారాయన్ చేసిన దూషణ ఫలితంగా ఈ దురదృష్టకర సంఘటన తటస్థించిందనీ, యువజన కాంగ్రెసు విద్యార్థులు రెచ్చిపోయారనీ ఆయన వివరించారు.

విద్యుత్‌బోర్డు అధ్యక్షుని వైఖరి: పనివారి విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 3: డిసెంబరు 12 వ తేదీనుంచి నిరవధిక సమ్మె సాగించాలన్న తమ దృఢనిశ్చయాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పనివారి సమాఖ్య అధ్యక్షులు శ్రీ జి. ఈశ్వర్, సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ ఎ. వెంకటేశం వ్యక్తపరచారు. తమ కోర్కెలు పట్ల విద్యుత్ బోర్డు అధ్యక్షులు శ్రీ తాతారావు అనుసరిస్తున్న వైఖరిని విమర్శించారు. ఎస్. ఎం. ఆర్. ఉద్యోగాల భద్రతకు సంబంధించిన ఏర్పాటుపై లోగడ బోర్డువారు అంగీకరించిన దానిని కూడా ఒప్పుకోవడానికి శ్రీ తాతారావు సుముఖులుగాలేరన్నారు. అంతే కాదు ఆరువేలమంది ఎన్.ఎం.ఆర్. ల విషయం ఆయన చర్చించదలచారని ఇది విద్యుత్‌మంత్రి శ్రీ రాజారావ్ శాసనసభలో 1974 మార్చి 29న చేసిన వాగ్దానానికి విరుద్ధమని పైనాయకులు పేర్కొన్నారు.

విద్యుత్‌బోర్డుకు ఎనిమిది కోట్ల రూపాయల సాలుసరి నష్టం వస్తున్నదానిని సాకుగా తీసుకోవడానికి శ్రీ తాతారావు యత్నిస్తున్నారని అన్నారు.

12 శాతం ప్రతిఫలంరాని గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం వ్యవసాయం, భారీ పరిశ్రమల తక్కువ టారిఫ్‌రేట్లు నష్టానికి కారణమన్నారు. పథకం ఆర్థిక వెనుకబాటును అలా ఉంచి ప్రభుత్వం విధానానుసారం ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం సమకూర్చవలసి వుంది. ప్రభుత్వ విధానాలవల్ల వచ్చే నష్టంకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలన్నారు. విద్యుత్ పనివారి సరసమైన కోర్కెలు అన్న సమ్మె నోటీసుకు ముందే ఆమోదించడం జరిగిందన్నారు. బోర్డు అధ్యక్షులవాదం సరికాదన్నారు.

ఇతర రాష్ట్రాలలో విద్యుత్ బోర్డు పనివారంకంటే ఇక్కడి విద్యుత్‌బోర్డు పనివారలకు ఎక్కువజీతం వస్తున్నదన్న అధ్యక్షుని ప్రకటన తప్పు త్రోవపట్టించేదిగా వుందన్నారు.

కేరళ విద్యుత్‌బోర్డు పనివారితో సరి సమానంగా జీతాలుయిస్తే సమ్మె నోటీసు ఉపసంహరించగలమన్నారు. కేరళ, తమిళనాడు, కర్ణాటకలలో పాల్గొనప్పుడు ఆంధ్రప్రదేశ్ బోర్డు పనివారి వేతనాలు తక్కువన్నారు.

విద్యుత్ నిర్వహణకు మరి నాలుగువేల మంది పనివారిని నియమించాలన్నారు.

5 వ తేదీన సమావేశం జరుగుతుందని అందులో పరిష్కారం కుదరకపోతే 11 లోగా కార్మికమంత్రి సమావేశం ఏర్పాటు చేస్తారని అది విఫలమవుతే సమ్మె అనివార్యమని శ్రీఈశ్వర్ అన్నారు.

చీరాలలో విద్యార్థుల సమ్మె

చీరాల, డిసెంబరు 3: స్థానిక వి. ఆర్. ఎస్, వై. ఆర్. ఎస్. కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ స్త్రీల కళాశాల విద్యార్థినులు ఉన్నత పాఠశాలల విద్యార్థులు నిన్న తరగతులకు హాజరు కాలేరు. వెంటనే విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని కోరు విధులవెంట పూలేగారు. (స్వ.వి.)

జాలకాండం
యామిజాల పద్మనాభస్వామి

7 వ సర్గ

అభితో గుణవంతశ్చ
న చాసన్ గుణ వర్జితాః
సంధి విగ్రహతత్త్వజ్ఞాః
ప్రత్యర్థ్యా సంప్రదాన్వితాః 18

సర్వకాల సర్వావస్థలలోనూ గుణవంతులనే పేరు పొందినవారుగాని గుణహీనులనే అపకీర్తి పొందినవారు కారు. దేశ కాల పరిస్థితుల నుసరించి సామంతరాజులను తమతో కలుపుకోడంలోనూ, వారిలో వారికి బేధం కలిగించడంలోనూ నేర్పరులు సమాలోచన విజ్ఞతలవారు. (సంపన్నులు మొదలగు సంబంధమేమి లేని మనుల చేయు నిర్ణయ శక్తి. లేకపోతేనే నిష్టికరనదం.)

మంత్ర సంపరతే శ్రేష్ఠాః
సర్వ సామంత సంగతాః
సర్వ సామంత సంగతాః
సర్వ సామంత సంగతాః 19

రాష్ట్ర శాంతిభద్రతలకూ, ఆర్థికాభివృద్ధికీ కావలసిన ఆలోచన స్థైర్యానికి పాక్కుండా రాకుండటమలో ఘటికులు. అతి సూక్ష్మబుద్ధిగలవారు. (ఏ పనిని చెయ్యాలన్నా దానిని సాధించడానికి తగిన ఉపాయాన్ని వెంటనే కనుగొనే బుద్ధిగలవారు.) రాజనీతిపారంగతులు. ఎల్లప్పుడూ రాజుకి హితవుగా మాటాడేవారే గాని ఇచ్చకాలాడేవారు కారు.

(రెండవపాదం ఆరంభంలో 'శ్రేష్ఠాః' అనుటకు బదులు 'శ్లేష్ఠాః' అనే పాఠం వున్నది. దుర్గమమైన కార్యం సాధించడములో కూడా కష్టపడక ఇంపుగా సాధించే బుద్ధి సూక్ష్మతా, అతోపనా కలవారని దాపడి అర్థం. 'శ్రేష్ఠాః' అనే పాఠం వల్లనే ఆ అర్థం సాధించవచ్చు.)

(సశేషం)

మొరార్జీ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ, ఒకరి ప్రేరణపై సచివాలయంలో సి. బి. ఐ. నివేదికను రూపొందించారని అనుమానించడానికి బలమైన కారణం కనిపిస్తున్నదన్నారు.

శ్రీ టి. పి. సారథి (కాం) మాట్లాడుతూ సభవారిపై నమ్మకం ఉంచగలమని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేసిందని చెప్పారు. శ్రీ తుల్‌మోహన్‌రామ్ ప్రవర్తనపై చర్చకు అవసరమైన ఆరోపణల పత్రాలు మొదలైన వాటిని సభవారికి అందజేశారన్నారు. సి. బి. ఐ. నివేదికలను సభకు సమర్పించే సంప్రదాయం పెడితే, సి. బి. ఐ. దర్యాప్తు ప్రాముఖ్యతయే పోగలదన్నారు.

ఈ సమస్య పై 75 నిముషాల చర్చ అనంతరం యీ చర్చలు సభాపతి రేపటికి వాయిదా వేశారు.

శ్రీ దేశాయ్ హెచ్చరికను కాంగ్రెస్ సభ్యులు ఖండించారు. నిర్బంధం, ఒత్తిడి బెదిరింపులను సభలోను, బయట కూడా గట్టిగా నిరోధించబడగలవన్నారు.

కాంగ్రెస్ సభ్యులలో ప్రధాన వక్త శ్రీ సి.ఎం.స్టీఫెన్ మాట్లాడుతూ విజేదాలను చర్చ, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకొనడానికి మారుగా, ప్రతిపక్షం బెదిరింపులకు దిగడం దురదృష్టకరమన్నారు.

సి. బి. ఐ. నివేదికను సభకు నివేదించడం విషయంలో తమ తమ వాదనలకు మద్దతుగా కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు సభాపతి తీర్పులోని కొన్ని భాగాలను పేర్కొన్నారు. ప్రభుత్వం మొదట ఇచ్చిన హామీలో సి. బి. ఐ. నివేదికను అందజేయడం నిగూఢంగా ఉన్నదని శ్రీ మొరార్జీ చెప్పగా, నివేదికను అందజేసే విషయం హామీలో లేదని శ్రీ స్టీఫెన్ వాదించారు.

సత్యాగ్రహం జరపడానికి నైతిక మద్దతు ఉన్నదని శ్రీ మధుదండవతే, శ్రీ ఎన్. ఎన్. మిశ్రా చెప్పారు. పరిపాలకులు తప్పుగా వ్యవహరిస్తే, స్వతంత్ర భారత దేశంలో పార్లమెంటరీ సంప్రదాయాలకు సత్యాగ్రహాన్ని జోడించవచ్చునని గాంధిజీ చెప్పారన్నారు.

—:o:—

రాజస్థాన్‌లో హరిజనులకు ఇళ్ల స్థలాల పంపిణీ

జైపూర్, డిసెంబరు 3: నరోరా కాంగ్రెస్ శిబిరం నిర్మించిన గడువుకి 24 రోజులు ముందుగా 1975 జనవరి 26 నాటికి హరిజనులు, ఆదివాసులు, భూమిలేని కార్మికులకు గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయించింది.

నరోరా సమావేశం ఖరారు చేసిన 13 అంశాల కార్యక్రమంలో రెండు అంశాలను గురించి మంత్రివర్గం నిన్న చర్చించిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషి ఈ విషయం విలేఖరులకు చెప్పారు.

అడిస్ అబాబాలో కాల్పులు

అడిస్‌అబాబా, డిసెంబరు 3: నిన్న ఇథియోపియా రాజధాని బాంబింగ్, కాల్పులతో ప్రతిధ్వనించింది. తొలగించబడిన ప్రభుత్వంలో మాజీ నాయకుడు డెజిజ్మాచ్‌అమన్ చెకెని నివాసంపై నిన్న సైనికులు దాడి చేశారు. చెకెని సైనికులకు లొంగిపోవడానికి నిరాకరించినప్పుడు నాబిటిస్ రాయబార కార్యాలయం సమీపంలోని ఈ భవనంపై మర తుపాకులతో సైనికులు దాడి చేశారు. కాల్పులు పూర్తి అయ్యాక, ఆ మహ్‌చెకెనా మరణించినదీ, లేక చివరకు సైనికులకు లొంగిపోయి అరెస్టయినదీ, ప్రత్యక్ష సాక్షులు చెప్పలేక పోయారు.

అంతకు ముందు అడిస్‌అబాబా టవున్ హాలు, పట్టణంలో పెద్దహోటళ్లలో ఒక దైన వెర్‌షెబెల్ పై బాంబు దాడి జరిగినపుడు 13 మంది గాయపడ్డారని ప్రభుత్వం ప్రకటించింది.

గత ఫిబ్రవరిలో జరిగిన తిరుగుబాటు అనంతరం రాజధానిలో విప్లవకారుల చర్యలలో ఈ బాంబింగ్ పెద్దది. ఈ బాంబింగ్ వల్ల ఏర్పడిన శిథిలాలు వీధులలో చెల్లా చెదురయివున్నాయి. తర్వాత సైనికులు ఆ ప్రాంతం అంతా గస్తీ వున్నారు.

—:o:—

ప్రపంచ ముస్లిం మత మహాసభకు రెండు లక్షల మందికిపైగా హాజరు

సనోలీ (గుజరాత్), డిసెంబరు 3: భారత్‌లోని వివిధ ప్రాంతాల నుంచీ ప్రపంచంలోని పలు ముస్లిం దేశాలనుంచీ రెండులక్షల మందికి పైగా ముస్లిం భక్తులు ఇక్కడ జరిగిన ప్రపంచ ముస్లిం మత మహాసభకు హాజరైనారు.

మూడు రోజులు జరిగిన ఈ ప్రపంచ ముస్లిం మత మహాసభ నిన్న ముగిసింది.

భారత్‌నుంచీ, విదేశాలనుంచీ వచ్చిన ప్రధాన ముస్లిం మతాచార్యులు కూడా చాలామంది ఈ భక్తులలో వున్నారు. వీరంతా చలిని సైతం లెక్క చేయకుండా, ఈ ప్రపంచ ముస్లిం మత మహాసభలో భాగంగా జరిగిన ఆధ్యాత్మిక సభలలో, మత సంబంధమైన సభలలో ప్రార్థనలు చేశారు.

సహించరానిది

అర్యా, ది. 23.11.74 న ఆంధ్రపత్రికలో "తిరుమల సత్రంలో స్త్రీపై అత్యాచారం" అనే శీర్షిక చదివి హృదయం ద్రవించిపోయింది. పవిత్రమైన భారతదేశంలో దేశదేశాల్లో అపూర్వ ఖ్యాతి నార్జించిన భారత స్త్రీని, అందునా భర్త ఉండగా పవిత్ర ప్రాంగణంలో ఈరాంటి పని జరగడం సహించరాని విషయం.

ఇకపైన అయినా ఇట్టి సంఘటనలు జరగకుండా చూస్తారని టి.టి.డి. వారిని వేడుకుంటున్నాను.

సి.హెచ్.పి.ఎస్.జి.ఎస్.ఎ. ప్రసాద్, టి.రావ్ (బి.సి.దబ్బ్యు.యు.) 6. కృష్ణమాచారి రోడ్డు, సుంకిదారం, మదనపల్లి— 34.

సందేహనివృత్తి

అర్యా, నింద్యకు దక్షిణమున నున్న ద్రావిడ బ్రాహ్మణులు అయిదు తెగలు.

1. కండ్రమాతిక్కు — ఈ తెగవారు బ్రహ్మచారులుగనియు, దిమిలి ద్రావిడులనియు చెప్పుట వాడుక.
2. మొహలా— ఉత్తర సర్కారులోయున్న సేరూరు ద్రావిడులందరు ఈ తెగకు చెందినవారు.
3. మునెనాడు— మాధ్యములు— పీఠీ ప్రాంతమునకు రాతేదు.
4. సభఘనేరి— అష్టాసహస్రం— తుమగుంటు— ఆరామ ద్రావిడులు ఈ తెగలోని వారు.
5. తుంటదాయ్యి— పురత్నాదులు—

చోళీలు వీర తెగలోనివారు.

ఈ ద్రావిడులు సౌరాష్ట్ర దేశం నుండి తరలిపోయి తంజావూరుజిల్లా— కావేరి నదీతీరమున కుంభకోణం దరి, వలంగమాన్ అనగా సారంగ పాణి క్షేత్రమున నుండి సుమారు 1020 సంవత్సరముంక్రితము గోదావరీతీరమునయుండు కోసనీమకువచ్చివేరిరి. వీరిని వడమలనియు, అరవలనియు, సేరూరు ద్రావిడులనియు, కోసనీమ ద్రావిడులనియు చెప్పుదురు. వీరు మొదట ర్యాలి అను గ్రామమున మిఱిరి చేసిరి.

కోసనీమ ద్రావిడులే కాక, పుదూరు, తుమ్మగుంట, ఆరామ, దిమిలి ద్రావిడులను పేరులో ఇతర ద్రావిడ బ్రాహ్మణులు కలరు. వీరందరికిని కోసనీమ ద్రావిడులకు ఒకే మూలము, సంస్కృతి కలవు. వీరందరికిని కోసనీమ ద్రావిడులతోను, తమలో తమకును సంబంధ బాంధవ్యములున్నప్పటికిని చారిత్రిక భవుగోళిక కారణములచే పరస్పరం విడివడి ఉన్నారు. నానాటికి సన్నిహితమగుచున్న నేటి ప్రపంచంలో, పై ద్రావిడులందరిలో గుర్తిం

సహకార రంగం ద్వారా గ్రామ సీమల అభివృద్ధికి సమిష్టి కృషి : సహకార సంస్థల నిర్వాహకుల సభలో శ్రీవాసుదేవరావు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

బందరు, డిశంబరు 3 : "సహకార రంగంలో గ్రామసీమలు అభివృద్ధి చెందేందుకు, పార్టీ దృక్పథాలు, రాజకీయ, అభిప్రాయభేదాలు వదలి సమిష్టి ప్రయోజనాలకు అంతా కృషి చేయాలి"అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన అధికారి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు అన్నారు.

సహకార సంస్థలు, వరవతి సంఘాలను నిర్వహించే అధికార, అనధికార, ప్రజాప్రతినిధుల విస్తృత సమావేశం నిన్నటికడ కృష్ణాజిల్లా—అసోసియేట్ సెంట్రల్ బ్యాంకు భవనంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షతను జరిగింది. ఆ సభలో శ్రీ వాసుదేవరావు ప్రసంగించారు.

ఆయన యిలా అన్నారు.:

"డిశంబరు నెలాఖరులోగా సహకార చట్టంలో ప్రతిపాదిత సవరణలు లెస్తేందుకు ప్రభుత్వం ఆతురతపడు తున్నది.రాష్ట్ర స్థాయిలో కూడా తగిన చర్చలు జరుపుతోంది.

చట్టంలో మార్పులు లెస్తాక సహకార రంగంలో నూతనాధ్యాయం ప్రారంభమయి యిప్పుడుకంటే ప్రజల్లో మరింతమెచ్చుకు పోయే అవకాశం వుంటుంది.

ఏన కాసన నిర్మాణంలో లోపంవల్లనే ప్రస్తుతం కొన్ని చిక్కులున్నాయి. ఎన్నో మార్పులు జరగాల్సి వుంది.

శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ సహకార బ్యాంకులు యిచ్చే అప్పుల మొత్తాలు పెద్ద సంఖ్యలో అగుపిస్తున్నా రూపాయి విలువ తగ్గిన ఈనాడు అదే మంత చెప్పుకోదగ్గ మొత్తంకాదు. సహకార చట్టంలోనూ, బ్యాంకులిచ్చే అప్పుల విషయంలోనూ నిబంధనలు ఇష్టపరికంటే మరింత సడలింపు జరిపి వ్యవసాయానికి శీఘ్రగతిని అప్పు లభించేటట్లు చూడాలి అని చెప్పారు.

శ్రీవెక్కపట్లదాబారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు బుణాలిచ్చేందుకు 100 కోట్లు కావాలి. కాని రాష్ట్రం కేటాయించింది 33 కోట్లు అయినా ఇంకా ఈ మొత్తంకూడా పూర్తిగా ఇవ్వటం జరగలేదు అన్నారు.

శ్రీ మండవ రామారావు ప్రతి వెయ్యి జనాభాగల గ్రామానికి ఒక సొసైటీ జీతం మీద కార్యదర్శితో ఏర్పాటు జరిగితే రాజకీయాలకు అవకాశాలుండవు అన్నారు.

మాకాశాఖ ఉపకార్యదర్శి శ్రీ ఎస్.పి.ఎస్.ఎస్. రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 40 వేల సహకార సంఘాలు అందులో వ్యవసాయ సహకార సంఘాలు 15 వేలు ఉన్నాయి అన్నారు. కొత్తవాటిని స్థాపించడంకన్నా ఉన్నవాటినే పటిష్టం చేసు కోవడం మంచిది అన్నారు. శ్రీ ఎస్.పి. కృష్ణమూర్తి వడ్డీని తగ్గించే పద్ధతిని అన్వేషించాలని సూచించారు.

ప్రారంభంలో కె.సి.సి. బ్యాంకు ప్రత్యేక అధికారి శ్రీ డి. వి. సుధాకరరావు స్వాగతం చెబుతూ రైతులకు రు. 190 లక్షల మేరకు బుణాలు యిచ్చామన్నారు. కోటి రూపాయల డిపాజిట్లు సేకరించామని తెలిపారు.

శ్రీ కె. విశ్వనాథం వందనసమర్పణ చేశారు.

— o —

రెండవ టెస్ట్‌లోపాల్గొనే భారత క్రికెట్ జట్టులో బేడికి స్థానం

జైపూర్, డిశంబరు 3 : ఈ నెల 11 నుంచి న్యూఢిల్లీలో జరుగనున్న రెండవక్రికెట్ టెస్ట్‌లో పాల్గొనే భారత జట్టులోని 15 మంది ఆటగాండ్ల పేర్లను నిన్నటికడ ప్రకటించారు. స్పిన్ బవులర్ బేడికి ఈ జట్టులో స్థానం కల్పించారు.

భారత జట్టులో కింది వారు ఉన్నారు: గవాస్కర్ (కెప్టెన్), అబిద్‌అలీ, బేడీ, చంద్రశేఖర్, ఇంజనీర్, గయ క్వాడ్, కీర్మానీ, కానిత్కార్ నాయక్, పటేల్, ప్రసన్న, సోల్కార్, పార్థసారథి, శర్మ, వెంకటరాఘవన్, జి. విశ్వనాథ్.

చైనాతో సంధిపై చర్చలకు మాస్కో సంసిద్ధత

మాస్కో, డిసెంబర్ 3: సరిహద్దు పొడవునా వివిధ ప్రాంతాలనుంచి సోవియట్ సేనలు వైదొలగాలన్న షరతును పెకింగ్ తిరస్కరించుకొన్నట్లయితే చైనాతో నిరాక్రమణ సంధిని గురించిన సంప్రతింపులు జరపడానికి సోవియట్ యూనియన్ ఇంకా సంసిద్ధంగానే వున్నదని కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావదా నిన్న తెలిపింది.

చైనా భావిస్తున్నట్లు, వోలాట్సైన్ సరిహద్దు ప్రాంతం 'వివాదగ్రస్త ప్రాంతంగా' క్రెమ్లిన్ భావించడం లేదని 'ప్రావ్దా' పేర్కొన్నది.

చైనీస్ ప్రజల పట్ల సోవియట్ ప్రజలకు ఎప్పుడూ గౌరవం వున్నదని, చైనీస్ ప్రజలతో మైత్రి, సహకారం పునరుద్ధరణకు తాము సంసిద్ధమని ఆ పత్రిక వివరించింది.

రాష్ట్రపతిఎన్నికపై రిట్: సుప్రీంకోర్టు తిరస్కృతి

న్యూఢిల్లీ, డిశంబరు 3 : రాష్ట్రపతిగా శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ ఎన్నిక చెల్లనేరదని సవాలుచేస్తూ సోషలిస్టు పార్టీ, మరి కొందరు కలసి దాఖలుచేసిన రిట్‌పిటిషన్‌ను సుప్రీంకోర్టు నిన్న కొట్టివేసింది.

రాష్ట్రపతి ఎన్నికపై దరఖాస్తు ఎన్నిక జరిగిన 30 రోజులలోగా రావాలని, చట్టంలో పేర్కొనబడిన ప్రత్యేక విధానం ద్వారానే ఈ దరఖాస్తు రావాలని కాని యిప్పుడలా జరుగలేదని భారత్ సొలిసిటర్ జనరల్ అభ్యంతరం తెలిపారు. కోర్టువారు ఈ అభ్యంతరాన్ని ఆమోదించి, రిట్ దరఖాస్తును కొట్టివేశారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే, న్యాయమూర్తి శ్రీ పి. కె. గోస్వామిలు గల ధర్మాసనం ఈ రిట్‌ను కొట్టివేసింది.

రాష్ట్రపతి ఎన్నికను, ఎన్నిక పిటిషన్ ద్వారా మాత్రమే సవాలు చేయాలని, రిట్ పిటిషన్ చేయకూడదని, సొలిసిటర్ జనరల్ వాదించారు.

రాష్ట్రపతి ఎన్నికలో పోటీకి జాబితాకు సంబంధించి, శాసన సభలు, లేదా శాసన సభలను రద్దుచేసి వుంటే వాటిని "ఖాళీలు"గా పేర్కొంటూ రాజ్యాంగాన్ని సవరించడాన్ని వీరు ప్రధానంగా సవాలు చేస్తూన్నారని, రాష్ట్రపతి ఎన్నికకైన ముఖ్యంగా కాదని కోర్టు అభిప్రాయ పడింది.

రాష్ట్రపతి ఎన్నికను సవాలు చేసిన పరోక్ష రిట్ దరఖాస్తును సుప్రీంకోర్టు ఇది వరకే త్రోసిపుచ్చింది.

విద్యార్థుల ఆందోళన

(1వ పేజీ తరువాయి)

నిన్న కూడా తరగతులకు గైరుహాజరయినారు.

బందరు

విశాఖ ఉక్కు కర్మాగారం కోసం బందరులోని అన్ని కళాశాల ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు నేడు తరగతులను బహిష్కరించారు. నేటి సాయంకాలం విద్యార్థి పరిషత్ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభకు పోలీసు రక్షణ ఏర్పాటయింది. ఒకవర్గం విద్యార్థులు సభలో గొడవ చేయడంతో సభను గంటలోనే ముగించారు.

అమలాపురం

అమలాపురం ఎస్.కె. బి. ఆర్. కళాశాలలో 78 శాతం విద్యార్థులు నేడు తరగతులను బహిష్కరించారు. ఉన్నత, ప్రాథమికపాఠశాలల విద్యార్థులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

గుడివాడలో

గుడివాడ, డిశంబరు 3 : విశాఖఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యానికి నిరసనగా ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం పిలుపు మేరకు నేడు జరిగిన గుడివాడ పట్టణంలోని ఎ. ఎస్. ఆర్. కాలేజి, కె.టి. రెడ్డి స్త్రీల కళాశాల, ప్రభుత్వ హోమియోపతికాలేజి, స్థానిక పురపాలక సంఘపాఠశాలలోని విద్యార్థులు సమ్మెచేశారు. పెద్ద ఊరేగింపుకూడాజరిగింది.

కాకినాడ

కాకినాడలో విద్యార్థులందరు నేడు తరగతులకు హాజరుకాలేదు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని వెస్టెండనే నిర్మించాలని కోరుతున్నారు. పి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో పి. జి. కోర్సులు ప్రారంభించవలసిందిగా కోరుతూ డిసెంబరు నాలుగవతేదీనుండి నిరవధిక సమ్మె చేయదలచారు. ముఖ్యమంత్రి డిసెంబర్ 9 న కాకినాడ వచ్చినప్పుడు వినతిపత్రం సమర్పించదలచారు.

టి. విజయకుమార్‌రెడ్డి అధ్యక్షులు, మహమ్మద్ పాషా కార్యదర్శి (డేనియల్, దినకర్ సంయుక్త కార్యదర్శి, పి. ఎస్. జగన్నాథరావు కన్వీనర్‌గా కార్యాచరణ సంఘం ఏర్పాటయింది.

నిడుబ్రోలు

నిడుబ్రోలులో విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ ఊరేగింపు జరిపారు.

నున్న

నున్న గ్రామంలోని పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు 800 మంది నేడు తరగతులను బహిష్కరించి విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణాన్ని కోరుతూ ప్రదర్శనలు జరిపారు.

కీలక ఆయుధాల పరిమితిపై రష్యా అమెరికాల ఒప్పందం : ఫోర్డ్ వివరణ

వాషింగ్టన్, డిశంబరు 3 : అమెరికా సోవియట్ యూనియన్‌లో 1985 వరకు మిసిలీల ప్రయోగానికి, భారీ బాంబర్లుగా వినియోగానికి ఉత్పత్తిచేసే ఖండాంతర వేధన సంఖ్యను 2400కు పరిమితం చేయాలని తాను, సోవియట్ కమ్యూనిస్టుపార్టీనాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌లు సూత్రప్రాయంగా అంగీకరించినట్టు అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ నిన్నరాత్రి చెప్పారు. దీనిలో వాటికని స్వతంత్రంగా లక్ష్యానికివెళ్లి తిరిగి వచ్చే 1320 వాహనాల ఉత్పత్తి కూడా చేరివున్నట్టు ఆయన చెప్పారు.

టెలివిజన్ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, వ్లాడివోస్టాక్‌లో కీలక ఆయుధాల పుత్పత్తిపై పరిమితిని తాము సాధించగలిగినట్టు చెప్పారు. రానున్న పది సంవత్సరాలలో ఈ ఒప్పందం కుదరకపోతే. పుత్పత్తి చేయబడే కీలక ఆయుధాల సంఖ్యకు ఈ పరిమితి చాలా తక్కువగా వున్నదని ఆయన తెలిపారు.

భవిష్యత్తులో ఆయుధాల పుత్పత్తిని తగ్గించే విషయమై ఫలప్రదమైన చర్చలు జరపడానికి గట్టి ప్రాతిపదికను తాము రూపొందించినట్లు ఆయన వెల్లడించారు.

గత మూడు సంవత్సరాలలో మా జీ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ జరిపిన సంప్రతింపుల ప్రాతిపదికపై ఆయుధ పోటీ నివారణకు తాము సరితత విస్తృతమైన చర్చలు జరిపినట్టు ఫోర్డ్ తెలియజేశారు. సూత్రప్రాయంగా ఈ ఒప్పందం కుదుర్చుకోవడం నాన్న ప్రగతి అని ఆయన అన్నారు.

గోదావరిజలాల వివాదం: జగ్జీవన్‌రాం హామీ

న్యూఢిల్లీ,డిశంబరు3:ఉత్తర ప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య గోదావరి, నర్మదా నదుల అంతర్రాష్ట్ర జలాల వివాదాలను సంప్రదింపులద్వారా పరిష్కారం చేయడానికి తాము చిత్తశుద్ధితో కృషిచేయగలమని వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ రాజ్యసభలో హామీ ఇచ్చారు.

ఈ నదీజలాల వివాదాలవల్ల పండుకున్నా ప్రాజెక్టులకు కేంద్ర జల విద్యుత్ సంఘం అనుమతి ఇవ్వలేక పోవడంపై సభ్యులు ప్రతిపాదించిన సవరణ తీర్మానానికి మంత్రి జవాబిస్తూ, ఈ ప్రాజెక్టులు నిలిచిపోవడం దేశానికి హానికరమనీ, వీటి సత్వర పరిష్కారానికి కృషి జరగవలసి ఉన్నదనీ చెప్పారు.

సామాన్యుని భాష కవి భాష

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిశంబరు 3 : కవి భాషకు, సామాన్యుని భాషకు మధ్య అంతరం హెచ్చుదింలో నేటి తెలుగు సాహిత్యంలో సాహితీ పరులకు సామాన్యులకు మధ్య దూరం పెరిగిందని ప్రఖ్యాత తెలుగు కవి, సాహిత్య చరిత్రకారుడు శ్రీ ఆరుద్ర అభిప్రాయపడ్డారు.

సాహిత్యం—సామాన్యుడు అనే విషయంపై సంజీవయ్య స్మారక ప్రథమ ఉపన్యాసం చేయడానికి ఢిల్లీ తెలుగు సాహితీవేత్తలనింపబడిన శ్రీ ఆరుద్ర తమ ప్రసంగంలో హెచ్చు భాగాన్ని తెలుగు భాష పుట్టుపూర్వోత్తరాలకు, తెలుగు దేశంలో పూర్వం గల సాంఘిక ఆచారాలకు వెచ్చించారు.

సాహిత్యంలో సామాన్యుడు అనే విషయమై దాదాపు రెండు వేల గ్రంథాలు పరిశోధించి తాము ప్రసంగ వ్యాసం వ్రాసుకు వచ్చామని, కాని భాషకు— మాట్లాడే భాషకు వ్యత్యాసం ఉంటుందని, కాబట్టి తాము వ్యాసం చదువకుండా ఉపన్యసించదలచామని ఆయన అన్నారు. ప్రసంగం చివర మాత్రం తమ ప్రసంగ వ్యాసం త్వరలో గ్రంథ రూపములో రాబోతున్నదన్నారు.

ఢిల్లీ ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి శ్రీ తాతాచారి అధ్యక్షత వహించారు.

మాజీ కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు స్వర్గీయ సంజీవయ్య పేర హరిజనుల సంక్షేమానికి నిధిని ఏర్పాటుచేయాలన్నారు.

రాష్ట్రపతి సభ్యుడు శ్రీ కోట పుట్టయ్య శ్రీ సంజీవయ్య ఉత్తముడు, సహృదయుడు, నిత్యాసహపాఠకుడు అయిన స్నేహితుడని రాజకీయాలలో ఉన్నప్పుడు కూడా అందరి హృదయాలను చూరగొన్నాడన్నారు.

శ్రీ సంజీవయ్య సామాన్యుడిగా పుట్టి అజాతశత్రువుగా మరణించాలని శ్రీ ఆరుద్ర అన్నారు.

తెలుగు సినిమా కార్యదర్శి శ్రీ చక్రం సదస్సులకు స్వాగతం చెప్పారు.

సమాజ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. జ్ఞానేశ్వరరావు వందనసమర్పణ చేశారు. (స్వ.వి.)



క్రితం శుక్రవారంనాడు విజయవాడలో మహావీర 2500 వ వర్ధంతి సందర్భంగా జరిగిన పెద్ద ఊరేగింపు.

సామాన్యునికి లాభసాటిగా పాడి పరిశ్రమ : జగజీవనరామ్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 3: ఆధునిక సాంకేతిక విజ్ఞానం ఫలితాలు, ప్రయోజనాలు కొంతమంది వ్యక్తులకు మాత్రమే దక్కి, భర్చులు మాత్రం పలుపురు భరించవలసి వస్తున్న పద్ధతికి భిన్నంగా, ఆధునికీకరణ వలన ప్రయోజనాలు, లాభాలు, అనేకులకు అందే పద్ధతిని తీసుకొని రావటంలో లోపాదం చేయగల సాంఘిక ప్రయోజన ప్రేరితమైన క్షీరోత్పత్తి అనగా పాడి పరిశ్రమ అభివృద్ధి అవసరం అని కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ జగజీవనరామ్, నేడు పేర్కొన్నారు.

ఈ విధమైన సాంఘిక బాధ్యతమైన పాడి పరిశ్రమ అభివృద్ధి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెంపుదలకూ, పాడుపు పెరుగుదలకూ, ఆహారోత్పత్తుల్లో పెట్టుబడి పెరుగుటకు తోడ్పడగలదని, శ్రీ జగజీవనరామ్ పేర్కొన్నారు. పిటన్నిటిని మించి చేకూరే ప్రధానమైన ప్రయోజనం ఆధునికీకరణ వలన సామాన్య వ్యక్తికి చేకూరే లాభాలు, ప్రయోజనాల గురించి బాగా తెలియటం. ఆధునిక సాంఘిక జ్ఞానం ప్రయోజనాలు కొద్ది మంది హస్తగతమై భర్చులు మాత్రం అనేకులు భరించే పద్ధతి దీని వలన మారి పోతుంది.

పాడి పరిశ్రమ వలన ఆ పద్ధతి మారి పోతుంది. సాంఘిక, ఆర్థిక మార్పులకు పాడి పరిశ్రమ ఒక మంచి సాధనం అవుతుంది అని వ్యవసాయ మంత్రి పేర్కొన్నారు.

శ్రీ జగజీవనరామ్, ఇక్కడ 19 వ అంతర్జాతీయ పాడిపరిశ్రమ మహాసభ—ఇంటర్నేషనల్ డెయిరీ కాంగ్రెస్— సమావేశంలో మాట్లాడారు.

గ్రామీణ పాడి పరిశ్రమ, ఇతర ఆహార ప్రాసెసింగ్ కర్మాగారాలకు ఆధారం కూడా అవుతుంది. పారిశ్రామికీకరణ అనేది ఆ విధంగా మెరుగైన పద్ధతిలో పంపిణీ అవుతుంది. పట్టణాలలోనే కాకుండా పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చెందుటకు దోహదం అవుతుంది.

ఆధునిక సమాజంలో క్షీరోత్పత్తి పరిశ్రమతో సహా అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలూ పరస్పరం సంబంధం గలవిగా వుంటాయి.

సామాన్యమైన పాల పుత్పత్తిదారులు పశువుల పెంపకంలోను, పాడిపశువుల పోషణలోను ఆధునిక పద్ధతులను తెలియచేసి, తోడ్పడటం జరుగుతుంది. ఇది అట్టడుగు స్థాయిలో ఆధునిక విజ్ఞానం ఏ విధంగా సామాన్యునికి తోడ్పడుతుందో తెలుపుతుంది.

పాడి పరిశ్రమ సంస్థలు విజయవంతం కావాలంటే, పశువుల దాణా, పచ్చిగడ్డి పెంపకానికి కావలసిన ఎరువుల, విత్తనాలు మున్నగునవి పుత్పత్తి బాగా జరగాలి అని శ్రీ జగజీవనరామ్ అన్నారు.

మన దేశ సాంఘిక, ఆర్థిక స్థితిపరిమాణం దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ అభివృద్ధికి అనేకశాఖలు విస్తారం వున్నాయి. అని ఆయన పోల్కొన్నారు.

గస్తీ పడవల ధ్వంసం ఆరోపణపై దర్యాప్తు

న్యూఢిల్లీ, డిసెంబర్ 3: దొంగవాటు రవాణా నిరోధ కార్యకలాపాల కోసంనార్వేనుంచి యిటీవల సంపాదించిన, అతివేగంగా పోయే గస్తీ పడవలలో ఒక దానికి ఇంజన్‌లో చక్కెర పోసి దానిని ధ్వంసం చేయడం పట్ల నేడు రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

దీనిపై దర్యాప్తు జరిగిందా అని శ్రీ బాబూభాయ్‌పటేల్, శ్రీమతి సుమిత్రాకులకర్ణి, శ్రీ ఎస్. ఎస్. మారిస్వామి అర్థించగా మంత్రి ప్రశ్నించారు. ఈ నిర్దోహ చర్యలకు కారకులయిన వారి పై కఠిన చర్య తీసుకోవాలని వారు కోరారు.

ఇంజన్ రూమ్‌లో చక్కెర కలపడం ఆరోపణ పై ప్రాథమిక విచారణ జరిగిందని, ఆరోపణ బుజువు కాలేదని అర్థికమంత్రి తెలిపారు. ఈ విషయం యింకా పరిశీలించబడుతున్నదని ఆయన చెప్పారు. ఈ పడవలను ప్రస్తుతం బొంబాయి రేవులో మరమ్మత్తు చేయడం జరుగుతున్నదని ఆయన వివరించారు.

బారువా వివరణ

(1 వ పేజీ తరువాయి)

ఉన్నారు. అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శుల పేర్లు కొద్ది కాలంలోనే ప్రకటిస్తామన్నారు.

మంత్రివర్గంలో తమకు తగిన ప్రాతినిధ్యం రాలేదని ఆంధ్రప్రదేశ్ నుంచి మీకు ఎవరయినా చెప్పారా ? అని అడుగగా తమకెవరూ చెప్పలేదని, ఆంధ్రప్రదేశ్‌లో తామింకా పర్యటించలేదు కనుక తాము సాకల్యంగా పరిస్థితినితెలుసుకోలేదన్నారు.

శ్రీ బారువా బెంగుళూరు నుంచి ఢిల్లీ వెడుతూ హైదరాబాద్ విమానాశ్రయంలో కొద్ది సేపు ఆగారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెంకటనారాయణ, మంత్రులు శ్రీ రాజారాం, శ్రీ జనిరెడ్డి, శ్రీ అంజయ్య, మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి ప్రభృతులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు, శాసనసభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ కోటయ్య, శ్రీ సోమశేఖర్, అనంతపురం జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంకటనారాయణప్ప కాంగ్రెస్ అధ్యక్షులకు పుష్పమాలలు సమర్పించారు.

విదేశాలతో చక్కెర విక్రయ ఒప్పందాలవల్ల భారత్‌కు నష్టంలేదు: ఛటోపాధ్యాయ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 3 : అంతర్జాతీయ మార్కెట్టులో, చక్కెర ధరలు బాగా పెరిగిన మీద, ఎక్కువ దేశాలతో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందాలవల్ల భారత్‌కు లాభించిందని వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ నేడు రాజ్యసభలో తెలిపారు.

అంతర్జాతీయ మార్కెట్‌లోని ధరలకంటే తక్కువ ధరలకు వివిధ దేశాలతో విక్రయ ఒప్పందాలను ముందుగా కుదుర్చుకోవడంద్వారా భారతదేశం 90 కోట్ల రూపాయల విలువగల విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చుకుందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. పి. యాదవ్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, సంప్రతింపుల ద్వారాను, టెండర్‌ద్వారాను ఈ ఒప్పందాలు జరిగాయని, దీనివల్ల ప్రభుత్వ వాణిజ్య సంస్థకు మంచి ధరలు లభించినవని చెప్పారు.

ఓపెన్ మార్కెట్‌లో చక్కెర ధరలు టన్నుకు 250 నుంచి 290 పౌండ్లమేరకు వుండగా, మనకు టన్నుకు 295 నుంచి 330 పౌండ్ల ధర లభించిందనిరూ ఒప్పందాల ప్రకారం చక్కెర సరఫరా వచ్చే ఏడాది మే, జూన్ నెలల్లో జరుగుతుందని శ్రీ చటోపాధ్యాయ చెప్పారు. ఇంతవరకు లక్ష టన్నుల చక్కెర విక్రయానికి ముందుగా ఒప్పందాలు జరిగినవని ఆయన అన్నారు.

అత్యంత మేలిరకం చక్కెర ధర టన్నుకు 800 పౌండ్లు ఉన్నదని, ఇది మనం ఉత్పత్తి చేయడంలేదని ఆయన తెలిపారు.

ప్రపంచంలో చక్కెర ధరలు బాగా పెరిగాయి. అయితే మన దేశంలో అవసరాలు దృష్టిలో వుంచుకుని, విదేశాలకు తరలాలా వద్దాలు, చేయవలసి వుంటుంది. ఈ పెరుగుదల తాత్కాలికం కావచ్చు. మనకు మంచి ధరలు లభించాయి" అని ఆయన చెప్పారు.

అయిదవ పంచవర్ష ప్రణాళికలో చక్కెర ఉత్పత్తి ఏడాదికి 40 లక్షల టన్నులనుంచి 60 లక్షల టన్నులకు పెరగవలసివుందని భారతప్రభుత్వం శ్రీ చటోపాధ్యాయ తెలిపారు.

చక్కెర పారిశ్రామికులకు 25 కోట్ల రూపాయలమేరకు ప్రభుత్వం లాభం చూసిందని, కాంగ్రెస్ పార్టీకి పెద్ద మొత్తాలు విరాళంగా ఇవ్వలేదనీ మార్క్సిస్ట్ సభ్యుడు శ్రీ నిరేన్ ఘోష్ చేసిన ఆరోపణను మంత్రి ఖండించారు. ఇది నిరాధారమైన ఆరోపణ అని ఆయన అన్నారు.

బృహస్పతి చందమామకు భూమికి పోలిక

హనజేనా, (కాలిఫోర్నియా), డిసెంబర్ 3: బృహస్పతి గ్రహానికి ఉపగ్రహంగా వున్న చందమామల్లో పదవ చందమామ మెరుపు మందుపాటి అవణాల పొరవల్ల వచ్చినట్టేదని కాల్టెక్ జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీకి చెందిన శాస్త్రవేత్తలు బృందం తెలియజేసింది.

ఈ చందమామకు భూమిపై కనిపించే చందమామ కన్నా కొద్దిగా పెద్దది. ఆకాశములో రాత్రి వేళలో అత్యంత ఉజ్జ్వలంగా మెరిసి పోయే చిన్న వస్తువుల్లో ఒకటిగా దానిని టెలిస్కోప్‌లో చూడవచ్చు. ఈ చందమామకు మెరుపునిచ్చే అవణాల పొర సల్ఫేట్‌లతో తయారైనట్టిది.

దీనిపై ఎప్పుడూ పెద్ద ఎత్తున మంచు లేదని, కాని మన చందమామ వలె యిది పూర్తిగా నిర్జలమయినదిగా కనిపించదని ఈ విషయాల్లో యిది భూమిని పోలి వున్నదని శాస్త్రవేత్తల బృందం నాయకుడు డాక్టర్ ఫన్‌నే వివరించారు.

పోలీసు అధికారులతో ముఖ్యమంత్రి చర్చలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 3: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుయినాళ గ్రీన్‌లాండ్స్‌లో పోలీసు అధికారులతో శాంతి భద్రతల వ్యవహారాన్ని గురించి సమీక్ష చేశారు. ఈ సమావేశానికి ఆంతరంగిక శాఖ కార్యదర్శి శ్రీ పి. వి. రత్నం, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సలామ్‌ఖాన్ వరంగల్ రేంజి డి. ఐ. జి. ఆయా జిల్లాల పోలీసు సూపరింటెండెంట్లు హాజరయినారు. శాంతి భద్రతలు ఉద్యమ స్థాయిని వారు పూర్తిగా అదుపులో పెట్టే మార్గాలు పరిశీలించినట్లు తెలుస్తున్నది.

హిందూమహాసముద్రంలో విదేశ సైనిక స్థావరాల రద్దు — భారత్, తూర్పు జర్మనీల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 3: హిందూమహాసముద్ర ప్రాంతంలో విదేశ సైనికస్థావరాలన్నిటినీ అంతమొందించాలని భారత్,తూర్పు జర్మనీ నేడు పిలుపు ఇచ్చాయి. డియాగో గార్షియా వంటి చోట్ల గల పాత స్థావరాలను పటిష్టం చేయడాన్ని కూడా అవి గట్టిగా వ్యతిరేకించాయి.

సంపూర్ణ, సార్వత్రిక నిరాయుధీకరణను ప్రత్యేకించి కట్టుదిట్టమైన అంతర్జాతీయ అదుపు క్రింద జ్ఞప్తి నిరాయుధీకరణను సాధించడానికి గట్టి చర్యలు తీసుకోవడం అవసరమని కూడా నేడు జారీ చేసిన సమిష్టి ప్రకటనలోఉభయ దేశాలు నొక్కి చెప్పాయి. తూర్పు జర్మనీ ప్రధానమంత్రి శ్రీ హెర్బర్ట్ సింథర్‌మాన్ అధికార పెరూదాలో బరు రోజుల పాటు భారతదేశంలో జరిపిన పర్యటన అంతంలో ఈ ప్రకటన వెలువడింది.

అణు సాంకేతిక పరిజ్ఞానాన్ని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించగలమని భారత దేశం చేసిన ప్రకటన నట్టు తూర్పు జర్మనీ ప్రధానమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారని ప్రకటన తెల్పింది.

ద్వైపక్ష సంబంధాలను విస్తరించాలనీ, రెండు దేశాలు దీర్ఘకాలిక వాణిజ్య పద్ధతులు ఒప్పందాన్ని బలపరచి వచ్చే సంవత్సరం కొత్తగా చేసుకుంటాయనీ, ప్రస్తుతం రు. 65 కోట్ల మేరకు జరుగుతున్న వాణిజ్యాన్ని 1980 నాటికి రెట్టింపు స్థాయికి లభిస్తే పరుచుకోవడం దాని లక్ష్యం కాగలదనీ సమస్త ప్రకటన పేర్కొన్నది.

పరస్పర అవసరాలను, అవసరాలను దృష్టిలో పెంచుకుని, సర్వతో రంగాలలో కొత్త రకాల పారిశ్రామిక సహకారాన్ని రూపొందించుకునేందుకు రెండు దేశాల ప్రధాన మంత్రులు సముభత వ్యక్తం చేశారు.

ఈ రెండు దేశాలు మూడవ దేశంలో సహకరించి పని చేసేందుకు చాలా అవకాశాలు వున్నట్లు, వారు ఈ సందర్భంలో గమనించారు.

ఆర్థిక, విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక సహకారానికి సంబంధించి ఒక సమిష్టి సంఘాన్ని ఏర్పాటు చేసుకునేందుకు భారత్,తూర్పు జర్మనీలు ఆదివారం నాడు ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి.

నాగ భూమి 11వ వార్షికోత్సవం

షిల్లాంగ్, డిసెంబర్ 3 : నాగ భూమి రాష్ట్రం 11వ వార్షికోత్సవం నిన్న జరిగింది. నాగ భూమికి 1963 డిసెంబర్ 1వ తేదీన పూర్తి రాష్ట్ర ప్రతిపత్తి వచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని అయిన కొహిమాలో నిన్న జరిగిన ఒక బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ విజోల్ ప్రసంగిస్తూ, శాంతి కాముక శక్తులతో ఏకం కావలసిందని ప్రజలనుకోరారు. దవుర్జన్య చర్యల కొనసాగింపు అజ్ఞాత నాగాల సమస్యకు పరిష్కారం కావని ఆయన అన్నారు. సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుతున్నాము."

జయప్రకాశ్ ఉద్యమం నూతన శకానికి నాంది : గోరే వివరణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 3 : సమాజ వ్యవస్థలో సమూలమైన మార్పులు తేవడానికి శ్రీ జయప్రకాష్‌నారాయణ్ చేపట్టిన ఉద్యమం యుద్ధమైన ప్రజాస్వామ్య వర్గతులకు ఎంతమాత్రం వ్యతిరేకమైనది కాదని సోషలిస్ట్ నాయకుడు శ్రీ ఎస్. జి. గోరే (ఎం.పి.) ఇక్కడ పేర్కొన్నార

ప్రసాదం అని తీపి పదార్థం తిని వ్యక్తి

తిరుపతి, డిసెంబరు 3: ప్రసాదం అని బానపతో తీపి పదార్థం తిన్న ఒకరు యిక్కడ మరణించారు. తిరుపతి పోలీసుస్టేషనుతో సంగయ్య నామగల రైలు ఉద్యోగి. దెబ్బలకి తేలిన మీద తీపి పదార్థం గల ఒక పదార్థాన్ని సంగయ్య చూచాడు. స్వామి వారి ప్రసాదం అని భావించి కవరును లక్కడ వదలి తీపి పదార్థం అంతటి తినుకు వెళ్లాడు. కొంత తాను తిని, భార్యకు కుమారులకు శ్రీతిక్కా కూడా పెట్టాడు. కుమార్తె కుమారునికోసం కొద్దిగా వుంచారు. చిన్నతరువాత అందరికి విరోరంగా వుంటుంది. వారిని లేపుకు లేచి తినుకునేదుతుంటగా శ్రుతి త్రోసేశారు పెరణించారు. శ్రీతి కుటుంబ సభ్యుల్ని వీరు సంప్రదాలు. సంగయ్య, భార్య కోలుకొంటున్నారని తెలుస్తున్నది. దర్యాప్తుసాగిస్తున్నారు. (స్వ.వి)

కృష్ణ సమర్పించు
విజయకృష్ణ మూవీస్
దేవదాసు
(సినిమాస్కోప్ & ఈస్ట్‌మన్ కలరు)
★
ప్రత్యేక రేడియో కార్యక్రమం
దర్శకురాలు శ్రీమతి విజయనిర్మల వ్యాఖ్యానంతో
వివిధ భారతిలో నేటిరాత్రి (4-12-74)
9-30 గంటలకు వినండి!

V.V.D
కొబ్బరి నూనె
మీరు ఆకర్షణీయంగా కనిపించాలంటే, అందమైన జుత్తు ముఖ్యంగా అవసరం. వి.వి.డి. వారి కళ్లేలేని కొబ్బరినూనె, మీ జుత్తు ఒత్తుగా, పొడుగా పెరగడానికి ఎంతో సహాయపడుతుంది; మీ జుత్తు నల్లగా నిగనిగలాడుతూ, మోహింపజేసేటంత అందంగా ఉంటుంది. మీ జుత్తుకు ఒక క్రొత్త శోభను తెస్తుంది, వి.వి.డి. కొబ్బరినూనె ప్రతిరోజు వి.వి.డి కొబ్బరినూనెనే వాడండి.
అన్ని ప్యాకింగులు అగ్‌మార్క్ గలవి.
వి.వి. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్
91, సౌత్ రాజా స్ట్రీట్, టూటికొరిన్ - 628001
EP.VVD-16

"నేనూ భారతీయుణ్ణే": షేక్ అబ్దుల్లా ప్రకటన

జమ్ము, డిసెంబరు 3: తీంతోపాటు ఇతరులు మాదిరిగానే తాను కూడా "భారతీయ పౌరుడ"నని షేక్ అబ్దుల్లా నిన్న ఇక్కడ డిమోక్రాటిక్ పొలిటికల్ పార్టీ ఆధ్వర్యాన ఏర్పాటైన ఒక బహిరంగసభలో ప్రకటించారు అన్నారు.

"నేను ప్రజలకు సేవ చేశాను. వారు నా అవసరాలు తీరిస్తే కలిగే హాని ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు.

ఈ ఆరోపణపై అధికారుల స్థాయిలో ఇదివరకే దర్యాప్తు జరిగిందనీ, కాని దానిలో నిజం లేదని వారు కనుగొన్నారనీ కూడా శ్రీ అబ్దుల్లా తెల్పారు.

ఈ రాష్ట్రంలో ఒక్కగజం భూమినికూడా విక్రయా కొనుగోలు చేసే వీలు లేదని శ్రీ వాజపాయ్ చేసిన మరొక ఆరోపణకు షేక్ ప్రత్యుత్తర మిస్తూ కాశ్మీర్‌లో భూమిని కొనుగోలు చేసే హక్కును ఇతర రాష్ట్రాల ప్రజలకు నిరాకరించే శాసనం ఒకటి ఈ రాష్ట్రంలోనున్నదనీకాని, స్థానికంగా సదర్ సభ, కాశ్మీరీ పండితులు చేసిన అభ్యర్థనపై స్వర్గీయ మహారాజా హరిసింగ్ ఆ శాసనం చేశారనీ, తాము కేవలం దానిని ఆమోదించామని వివరించారు.

ఈ సువిశాలమైన సదేశంలో ప్రజలుపౌరులు మాదిరిగా కలసికట్టుగా జీవించడానికి ప్రయత్నిస్తున్నారనీ, కాని ఇంతవరకు మనం నిజమైన భారతీయులుగా తయారు కాలేదనీ, అందుకు మనం ఇంకా కృషి చేయవలసిఉన్నదనీ శ్రీ అబ్దుల్లా అన్నారు.

"ఏంతో కష్టపడి మనం స్వాతంత్ర్యం సంపాదించుకున్నాము. దానిని వృధాచేయరాదు" అని కూడా షేక్ అన్నారు.

గాంధీజీ ఉన్నత ఆదర్శాలకు, కలలకు, సిద్ధాంతాలకు కాశ్మీర్ ఒక చిహ్నంగా తయారైందని ఆయన తెల్పారు.

కొంతమంది యువకులు షేక్ ప్రసంగానికి అడ్డుపడ్డారు కొన్ని ప్రశ్నలు వేశారు. అయన ఎంతో నిగ్రహంతో, సహనంతో వాటికి సమాధానాలు చెప్పారు.

"1953 నుంచి నేడు ఇలాంటి ప్రశ్నలు చాలాసార్లు విన్నాను. కాని నేను సహనాన్ని అలవరచుకున్నాను. వారు ఏమన్నా నేను బాధపడను. నేను కేవలం భగవంతునకు మాత్రమే భయపడుతాను. ఆయనకే సంజాయిషీ చెప్పుకోవలసి ఉంటుంది" అని కూడా శ్రీ అబ్దుల్లా అన్నారు.

భారత సూడాన్‌ల మధ్య శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక విషయాలకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందాలపై భారత విదేశాంగమంత్రి శ్రీ చవాన్, సూడాన్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఖలీద్ నవంబర్ 28 న సంతకాలు చేస్తున్న దృశ్యం.

ఆహార రంగంలో స్వయం పోషకత్వ సాధన: రైతులకు కేంద్ర మంత్రి విజ్ఞప్తి

జలంధర్, డిశంబరు 3: ఆహార ధాన్యాల విషయంలో దేశాన్ని స్వయంపోషకత్వం చేయడానికి కృషిచేయవలసినదిగా రైతులకు కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తి చేశారు. ఈ కృషి చేసే రైతులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలను సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నదన్నారు.

ఇక్కడికి 40 కిలోమీటర్లదూరంలోని నందచేర్ వద్ద రైతుల మహాసభలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ మాట్లాడుతూ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు విదేశ మారక ద్రవ్యం అవసరమనీ, అందువల్ల దాని వుంచిన ఆహార ధాన్యాలను మార్కెట్‌లోనికి తరలసిందనీ కోరారు.

చక్కెరను ఎగుమతి చేయడానికి వీలుగా చక్కెర వాడకాన్ని తగ్గించవలసిందని కూడా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయమార్కెట్‌లోచక్కెరధర పెరిగిందన్నారు.

ఎరువుల కొరత అధికంగాలేదనీ, అయితే వాటిని దాచివేసేతత్వాన్ని విడనాడాలనీఅన్నారు.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు స్వాగతం చెప్పారు.

వెండి ధర

డిసెంబరు 3:

హైదరాబాదు మార్కెట్	
వెండి 1 కిలో రు.	1090—00
„ 10 గ్రా. రు.	11—00

8 నెలలుగా జీతాలులేని ఉపాధ్యాయులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 3: అయిదు లక్షలమందికి ఉద్యోగాల పథకం కింద రాష్ట్రంలో వివిధ యాజమాన్యాల క్రింద పనిచేస్తున్న 2852 బి ఇడి, 982 మంది. సెకండరీగ్రేడు స్కూల్ టీచర్ల ఉపాధ్యాయులకు ఎనిమిది నెలలుగా జీతాలు లేక యిబ్బంది పడుతున్నారని వారికి తక్షణమే జీతాలు చెల్లించేట్లు చూడాలని శాసన మండలి సభ్యులు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య శ్రీ మార్పు బాలకృష్ణమ్మ ఒక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పురపాలక సంఘాలు, సాంఘిక సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా జీతాలు సకాలంలో అందక దుర్భరస్థితికి గురవుతున్నారని వారు పేర్కొన్నారు.

అర్థ సంవత్సరందాటినా జీతాలకు నోచుకోలేని అధ్యాపకులు తమ విధ్యుక్త ధర్మం ఎలా నిర్వర్తించి విద్యాభివృద్ధిని సాధించగలరో వూహించలేకుండా ఉన్నామని వీరు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వం తక్షణం జోక్యం కల్పించుకుని పురపాలక సంఘం ఉపాధ్యాయులకు నూరు శాతం విద్యాగ్రాంట్లు విడుదలచేస్తూ వివిధ యాజమాన్యాలలోపనిచేస్తున్న అందరి ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

షేక్ అబ్దుల్లాతో కేంద్రం సంప్రదింపులు: జనసంఘ్ విమర్శ

జమ్ము, డిసెంబరు 3: షేక్ అబ్దుల్లాను తొడ్డిగుమ్మంద్వారా అధికారంలోనికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నదనీ ఇందుకు తాము ఎంతమాత్రం అంగీకరించబోమనీ భారతీయ జనసంఘం ప్రకటించింది.

ఈ పార్టీ కార్యవర్గసమావేశాలు సమావేశం నిన్న ముగిసింది. షేక్ అబ్దుల్లాను నమ్మె వీలులేదనీ ఆయన పరపతిలేని రాజకీయ వేత్త అనీ అభివర్ణిస్తూ భారత్‌లో కాశ్మీర్ విలీకరణ తీర్మాన తూర్పు చేయడానికి జనసంఘం అంగీకరించదని కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

కాశ్మీర్ ఒప్పందంతో పాకిస్తాన్‌కు కూడా సంబంధం వుండాలని ఆయన ఇటీవల చేసిన సూచన ఆయన మనోగతభావాలను సూచిస్తున్నదని తీర్మానంలో తెలియజేశారు.

అగ్రరాజ్యాల హామీ వుంటేతప్ప, చిన్న రాజ్యాలు స్వతంత్రంగా వుండలేవని షేక్ అబ్దుల్లా ఇటీవల ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారనీ, దీనిని బట్టి స్వతంత్ర కాశ్మీర్ కోర్కెను ఆయన విడనాడలేదని స్పష్టం అవుతోందనీ పేర్కొన్నారు.

జమ్ము, లడక్ ప్రాంతాల పట్ల అబ్దుల్లా పాలన నుంచి విముక్తత చూపుతున్నారనీ, అది ఇప్పటికీ అలాగే ఉన్నదనీ, రాష్ట్ర జనాభాలో 45 శాతం జమ్ములోనేఉన్నప్పటికీ సర్వీసులలో ఈ ప్రాంతం నాటా 15 శాతమేనని, పరిశ్రమలు ఈ ప్రాంతంలో అసలులేవని పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో ఉన్న వ్యవసాయ కళాశాలకు తోడుగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పేందుకుగాను జమ్ములోని వ్యవసాయ కళాశాలను మూసివేయాలని రాష్ట్రప్రభుత్వం నిశ్చయించడం దురదృష్టకరమని కార్యవర్గం విమర్శించింది.

మణిపూర్ రాజకీయ పరిస్థితి: గవర్నర్‌తో నాయకులచర్చలు

ఇంఫాల్, డిసెంబరు 3: పి. డి. ఎఫ్. మంత్రివర్గానికి కాంగ్రెసుపార్టీ ఆమద్దతును ఉపసంహరించడంతో రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రాజకీయపరిస్థితిని పరిష్కరించేందుకు ఒక పరిశీలకుణ్ణి పంపవలసిందని అర్థిస్తూ మణిపూర్‌కు చెందిన ఎనిమిదిమంది కాంగ్రెసు శాసనసభ్యులు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువాకు సమిష్టిగా ఒక టెలిగ్రామ్ పంపారు.

నిన్న షిల్లాంగ్‌కు బయలుదేరి వెళ్లవలసిన గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ రాష్ట్ర రాజకీయ పరిస్థితిలో ఆకస్మికంగా వచ్చిన కొత్తమలుపు దృష్ట్యా తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎస్. షైయిజా నిన్న ఉదయం గవర్నర్‌ను కలుసుకుని, రాష్ట్రరాజకీయ పరిస్థితితో కొత్తగా కలిగిన పరిణామాలను గూర్చి 25 నిమిషాలు చర్చలు జరిపారు. విద్యామంత్రి శ్రీ మేఘచంద్ర (సి.పి.ఐ)కూడా గవర్నర్‌ను కలుసుకున్నారు.

కొత్తగా ఏర్పడిన డెమోక్రాటిక్ లెఫ్ట్ పార్టీ నాయకుడు శ్రీ రాజకుమార్ దోరేంద్రసింగ్ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలమణి సింగ్ వెంటరాగా ఆ తరువాత గవర్నరును కలుసుకున్నారు.

శ్రీ ఎల్. పి. కి మద్దతు ఇస్తున్నవారని పేర్కొంటూ 31 మంది శాసన సభ్యుల పేర్లుగల ఒక జాబితాను శ్రీ రాజకుమార్ దోరేంద్రసింగ్ నిన్న గవర్నర్‌కు సమర్పించారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమను అనుమతించవలసిందని గవర్నర్‌ను ఆయన కోరారు.

యు. ఎల్. పి. ప్రతినిధి ఈ వాదాన్ని త్రోసిపుచ్చుతూ, 60 మంది సభ్యులుగల శాసనసభలో తమ పార్టీకి 33 మంది సభ్యుల మద్దతు కలదన్నారు.

దోమలు, నల్లులద్వారా కుష్టు

న్యూఢిల్లీ, డిశంబరు 3: కుష్టువ్యాధి దోమలు, నల్లుల ద్వారా ఒకరినుండి ఒకరికి సంక్రమించవచ్చునని పుదుచ్చేరిలో శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధన వల్ల తెలుస్తున్నది. కుష్టువ్యాధే దోమల ద్వారా వ్యాపిస్తుందనే సిద్ధాంతం అభిచదంచబోయే మొదటి సారి.

మైక్రో, లెప్రీ బాసిలీవల్ల కుష్టువ్యాధి వస్తుంది. అయితే ఈ సూక్ష్మ జీవులు ఒక మనిషి నుండి మరో మనిషికి ఎలా వ్యాపిస్తాయో ఇంతవరకు ఎవరికీ ఖచ్చితంగా తెలియదు. జవహర్‌లాల్ నెహ్రూ పోస్టుగ్రాడ్యుయేటు వైద్యవిద్య పరిశోధనా సంస్థ (జిప్మర్)లో శాస్త్రజ్ఞులు ప్రయోగాలు జరిపి దోమలు, నల్లులు, పేలు కుష్టురోగుల వద్దనుండి ఈ సూక్ష్మ జీవులను రీసుకుంటాయని తెలుసుకున్నారు

మరో ప్రయోగంలో కుష్టు ప్రబలంగా ఉండే పుదుచ్చేరి ప్రాంతం నుండి దోమలు, నల్లులను సేకరించి చూడగా శాస్త్రజ్ఞులకు వాటిలో ఈ మైక్రో, లెప్రీ సూక్ష్మ జీవులు కనబడ్డాయి.

దోమలు, నల్లుల అనల, కుష్టువ్యాధి క్రిములను ఎలా మనిషిలోకి చొప్పించేస్తాయో కనుగొనడానికి ఇప్పుడీ సంస్థలో పరిశోధన కొనసాగుతున్నది.

ఈ పరిశోధన అమెరికా ప్రజారోగ్య సర్వీసు సహకారంతో జరుపబడుతున్నది.

కుష్టువ్యాధి మనుష్యులకు మాత్రమే వస్తుంది. అందువల్ల ఈ సంస్థ శాస్త్రజ్ఞులు దోమలు, నల్లుల వంటి మనుష్యులపై ఆధారపడి బ్రతికే చీడపురుగుల భూమికను గురించి పరిశోధన జరపడం ప్రారంభించింది,

'ఫీడింగ్' ప్రయోగాలలో శాస్త్రజ్ఞులు కుష్టురోగుల నుండి తీసిన రక్తాన్ని దోమలు, నల్లులలోకి ఎక్కించారు. తర్వాత వాటిని చంపి, వాటిలో కుష్టు వ్యాధిక్రిములు ఉన్నాయో మైక్రోస్కోప్ సహాయంతో పరీక్షించారు.

మా తల్లి
అచంట సీతారామమ్మగారు
21—11—74న స్వర్గస్థులైనారు
5—12—74 గురువారం అస్థికుంభ (బాపట్లతాలూకా) లో మా స్వగృహమందు పెద్దకర్మ జరుగును.
శ్రీమతి కె. అమరేశ్వరి (అడ్డతీగ)
శ్రీమతి డి. మంగతాయారమ్మ
అచంట పురుషోత్తము
అచంట సుభాష్‌చంద్ర బోస్

దక్షిణ గుజరాత్‌లో గుప్తధనం కోసం పెద్ద పెట్టున దాడులు

అహ్మదాదాదు, డిసెంబరు 3: దక్షిణ గుజరాత్‌లో గత శనివారంనాడు 500 మంది రాబడిపన్ను, కస్టమ్సు అధికారులు, సెంట్రల్ రిజర్వుపోలీసు జరిపిన దాడుల ఫలితంగా రు 7 లక్షలకు పైగా విలువచేసే గుప్తధనం, ఫిక్సెడ్ డిపాజిట్ రసీదులు, ఇతరవస్తువులు పట్టుబడ్డాయి.

ప్రస్తుతం అంతరంగిక భద్రతా చట్టం క్రింద నిర్బంధంలో ఉన్న సుకూర్‌నరన్ బాఖియా, భానభాల్ప, అల్జుజోగి సహా పేరు మోసిన దొంగ రవాణాదారులను, వారితో సంబంధం కలవారిని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఈ దాడులు జరిపారు.

దక్షిణ గుజరాత్ కోస్తా ప్రాంతమంతటా జరిపిన ఈ దాడులలో బినామీ లావాదేవీలకు, తక్కువ విలువ చూపబడిన ఆస్తులకు, భూమి లావాదేవీలకు, బినామీ వాటాలకు సంబంధించిన పత్రాలను, ఫిక్సెడ్ డిపాజిట్ రసీదులను రాబడి పన్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రెండు బ్యాంక్ లాకర్లకు కూడా సీళ్లు వేశారు.

కాలవ్ గ్రామంలో ఒక ఇంటిపై దాడి చేయగా, మొత్తం రు. 4వ్వర లక్షలు విలువ చేసే గుప్తధనం డిపాజిట్ రసీదులు, ప్రామిసరీ నోట్లు మొదలైనవాటి రూపంలో పట్టుబడింది.

బిలిమోరా గ్రామంలో జరిపిన సోదాలో రు. 1.5 లక్షలు విలువచేసే వాటాలు పట్టుబడ్డాయి.

బల్సార్‌లో రు 85 వేలు విలువచేసే ఫిక్సెడ్‌డిపాజిట్ రసీదులు, రు. 176,700ం రొక్కం పట్టుబడ్డాయి, రెండు బ్యాంకు లాకర్లను స్వాధీనం చేసుకున్నారు.

దామన్, వాపీలలో కూడా దాడులు జరిగాయి.

—o:o—

రేపల్లె తాలూకాలో ధాన్యం మర వేయించడంలో ఇబ్బంది

రేపల్లె, డిసెంబరు 3: రేపల్లె తాలూకాలో అడ్డె మిల్లుల వారికి రెవిన్యూ ఇన్‌స్పెక్టరు సంతకముతో పర్మిషన్ ఉన్నదే గాని బియ్యము మర పట్టరాదని అధికారులు ఇచ్చారు. రెవిన్యూ ఇన్‌స్పెక్టరులు తెచ్చి ధాన్యం ఇచ్చినవారికి మాత్రమే బియ్యం మిల్లు చేయుంచుకొనుటకు పర్మిషన్ ఇస్తున్నారు. ప్రభుత్వంవారు 2 ఎకరములోపు భూమి కలవారిని తెల్ల కార్డు నుండి తొలగించారు. కూలి చేసుకొనువారు, తెల్ల కార్డు సదుపాయములేనివారు మిల్లులవారు బియ్యం మర వేయమంటుంటే వారు చిక్కులు పడుతున్నారు. ఈ విధంగా వ్యాపారం చేయు వీరిర్ని మరవద్దంటుంటే పర్మిట్లను సంపాదించలేక సరుకు లేదను బోర్డులను అగిపెట్టుతున్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగులు, దినభత్యము ఏ రోజు కారోజు తెచ్చుకొనువారు ఉపజీవనం కొనుక్కొనుటలో సరుకులు ఎదుర్కొంటున్నారు. సరుకు రవాణా తయారీతో కొద్దిగ నిలువ కూడి బియ్యపు వ్యాపారస్తులు ధరను రోజు రోజుకు పెంచుతున్నారు. ప్రభుత్వంవారు చౌక డిపోలకు సవంబరు నెల నుండి అన్నుకమునకు సరుకు ఇచ్చుట లేదు. ప్రభుత్వంవారు వెంటనే బియ్యం సరఫరాకు తగు కట్టుదిట్టములు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.